# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 15 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 318/ పేజీలు : 8 / వెల : రూ.5/-





నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..



## సభ్యత్వ నమోదులో తెదేపా
# సరికొత్త రికార్డు

ఏపీ సీఎం చంద్రబాబు

**ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుంది**

క్యాడర్, పార్టీ నాయకులకు అభినందనలు

టాప్ 5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు

- ▶▶ నూతన సభ్యత్వాలకు తోడు పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదయ్యాయి
- ▶▶ క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు తయారు
- ▶▶ పనితీరు ఆధారంగా గుర్తింపు ఉంటుంది..పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు
- ▶▶ ప్రజలు, పార్టీకి సేవ చేయకుండా పదవులు ఇమ్మనడం సరికాదు
- ▶▶ కష్టపడనిదే ఏదీ రాదనే విషయం ప్రతిఒక్కరూ గ్రహించాలి
- ▶▶ కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు
- ▶▶ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు


2

**అమరావతి :** సభ్యత్వ నమోదులో తెదేపా సరికొత్త రికార్డు సృష్టించిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పారు. పార్టీ కార్యాలయంలో తెదేపా సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. క్యాడర్, పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. టాప్ 5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలున్నాయని చెప్పారు. నూతన సభ్యత్వాలకు తోడు పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదయ్యాయని పేర్కొన్నారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. "పనితీరు ఆధారంగా గుర్తింపు ఉంటుంది. పదవులు తప్ప ఊరికే పార్టీలో

## ఈనెల 16న లోక్‌సభ ముందుకు...
# వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు

**చట్టాలను సవరించడానికి ఒక సాధారణ బిల్లుతో సహా రెండు ముసాయిదా చట్టాలకు క్యాబినెట్ ఆమోదం**

- ▶▶ ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అనే కీలక ప్రణాళిక అమలుదిశగా ముందడుగు వేసిన భాజపా
- ▶▶ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలి
- ▶▶ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ సిఫార్సు చేసింది
- ▶▶ రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మద్దతు అవసరం. ఎన్డీయేకు అంత బలం లేదు
- ▶▶ ఇండియా కూటమిలోని కొన్ని పార్టీల మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది
- ▶▶ ఇది ఎలా సాధ్యమనేది బిల్లు ప్రవేశపెట్టినప్పుడు తెలుతుంది
- ▶▶ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 361 మంది సభ్యుల మద్దతు అవసరం
- ▶▶ బిల్లులపై సమగ్ర చర్చ జరగాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం..
- ▶▶ పార్లమెంటులో ప్రవేశపెట్టాక పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు తెలుస్తోంది
- ▶▶ ఈ కమిటీ ద్వారానే రాష్ట్రాల స్పీకర్లతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది



2లో

ఒకే దేశం.. ఒకే ఎన్నికకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ఈనెల 16న లోక్‌సభ ముందుకు తీసుకురానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

**ఢిల్లీ:** దేశంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు గురువారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. కాగా ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు రానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేలా రాజ్యాంగ సవరణ బిల్లుకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో అధికార భాజపా 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అనే కీలక ప్రణాళిక అమలుదిశగా ముందడుగు వేసింది. మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు

## విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు..
# ఓ పెట్టుబడి..!!

**గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు**

ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేది

సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారు

సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు

గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదు..

డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం

కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా

ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు

ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి

సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం

ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు

ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

2లో

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లతో పాటు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు.



## రాజధాని ప్రాంతంలో మరో
## రూ.20వేల కోట్లతో
# అభివృద్ధి పనులు

**: మంత్రి నారాయణ**

**హైదరాబాద్:** రాజధాని ప్రాంతంలో మరో రూ.20వేల కోట్లతో అభివృద్ధి పనులకు సోమవారం జరిగే అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని ప్రాంతంలోని సీడ్ క్యాపిటల్ నుంచి జాతీయ రహదారికి అనుసంధానం కానున్న E11, E13, E15 రోడ్లను మంత్రి నారాయణ పరిశీలించారు. మొత్తం 20,017 చదరపు కిలోమీటర్ల పరిధిలో తూర్పు నుంచి పశ్చిమకు 16 రోడ్లు, ఉత్తరం నుంచి దక్షిణం వరకు 18 రోడ్లు వస్తున్నాయని మంత్రి చెప్పారు. గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ఈ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. రాబోయే 30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపడుతున్నట్లు నారాయణ వెల్లడించారు. రహదారి నిర్మాణాలతో ఇళ్లు కోల్పోతున్నవారు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.


## వైకాపా నాటకాలు చూసి ప్రజలు..
# నవ్వుకుంటున్నారు

**జమిలి అమల్లోకి వచ్చినా.. ఎన్నికలు జరిగేది 2029లోనే..**

జమిలి అమల్లోకి వచ్చినా.. ఎన్నికలు జరిగేది 2029లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించాం.

- ▶▶ ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించాం
- ▶▶ వైకాపా పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోంది
- ▶▶ ఆ పార్టీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారు
- ▶▶ రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోంది
- ▶▶ స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలి
- ▶▶ వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతి చోటా చర్చ జరగాలి
- ▶▶ విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలి
- ▶▶ గత పరిస్థితులను బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరికి కనిపిస్తున్నాయి
- ▶▶ స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసేది కాదు
- ▶▶ భవిష్యత్తు తరాల బాగు కోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలి
- ▶▶ ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకొస్తాం
- ▶▶ సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు-సమాధానాల రూపంలో నిర్వహిస్తాం
- ▶▶ ఆడ్వాణీతో నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది
- ▶▶ ఆనాడు ఏపీ అభివృద్ధిలో ఆయన సహకారం మరువలేనిది : సీఎం చంద్రబాబు


2లో



**అమరావతి:** జమిలి అమల్లోకి వచ్చినా.. ఎన్నికలు జరిగేది 2029లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించాం. వైకాపా పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోంది. ఆ పార్టీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారు. వైకాపా చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.

# ఈనెల 16న లోక్‌సభ ముందుకు వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు

**(మొదటిపేజి తరువాయి)** సంబంధించిన చట్టాలను రాజ్యాంగ సవరణ బిల్లుతో అనుసంధానించేందుకు, చట్టాలను సవరించడానికి ఒక సాధారణ బిల్లుతో సహా రెండు ముసాయిదా చట్టాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఇటీవల సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన రెండు బిల్లుల్లో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు కాగా.. మరొకటి సాధారణ బిల్లు. మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లోని (పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూకశ్మీర్) అసెంబ్లీలకు సంబంధించిన చట్టాలను సవరించేందుకు సాధారణ బిల్లును తీసుకొస్తున్నారు. క్యాబినెట్ ఎజెండాలో ఈ బిల్లులు లేకపోయినా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల పట్టుపట్టడంతో ఇవి ఆమోదం పొందాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ సిఫార్సు చేసింది. ఇందుకోసం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించింది. అయితే స్థానిక ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టిన కేంద్రం.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. దీనికి 50శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. స్థానిక ఎన్నికలనూ వాటితో కలిపి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మద్దతు అవసరం. ఎన్డీయేకు అంత బలం లేదు. దీంతో ఇండియా కూటమిలోని కొన్ని పార్టీల మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది ఎలా సాధ్యమనేది బిల్లు ప్రవేశపెట్టినప్పుడు తెలుతుంది. 542 మంది సభ్యులు ఉన్న లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది మద్దతుంది. ఇండియా కూటమికి 235 మంది సభ్యులున్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 361 మంది సభ్యుల మద్దతు అవసరం. బిల్లులపై సమగ్ర చర్చ జరగాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. వాటిని పార్లమెంటులో ప్రవేశపెట్టాక పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ద్వారానే రాష్ట్రాల స్పీకర్లతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది.



## వైకాపా నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

**(మొదటిపేజి తరువాయి)** రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలి. వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతి చోటా చర్చ జరగాలి. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలి. గత పరిస్థితులను బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరికి కనిపిస్తున్నాయి. 2047లోనూ ఇదే పునరావృతం అవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసేది కాదు. భవిష్యత్తు తరాల బాగు కోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలి. రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయి. ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకొస్తాం. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు-సమాధానాల రూపంలో నిర్వహిస్తాం. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చ అంశాలు పంపి సమాధానాలు కోరతాం. దీంతో సమయం సద్వినియోగం కావడంతో పాటు మంత్రులు-అధికారుల మధ్య సమన్వయం పెరుగుతుంది. ఆసుపత్రిలో చేరిన భాజపా అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ఆడ్వాణీతో నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. ఆనాడు ఏపీ అభివృద్ధిలో ఆయన సహకారం మరువలేనిది" అని చంద్రబాబు తెలిపారు.

## ఆధార్ ఉచిత అప్‌డేట్.. మరోసారి గడువు పొడిగింపు

**ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఉడాయ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది.**

ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు నేటితో ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోమారు పెంచుతున్నట్లు ఉడాయ్ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14వరకు.. అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీంతో ఆధార్ కార్డులో




చిరునామా మార్పులు చేసుకోవాలనుకొనేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోండి. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం.. ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ఆధార్ ఉచిత అప్‌డేట్ చేయాలంటే ముందుగా యూఐడీఏఐ వెబ్‌సైట్‌లో ఆధార్ నంబర్‌తో లాగిన్ కావాలి. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీతో లాగిన్ అయిన వెంటనే అప్పటికే ఉన్న మీ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అందులోని వివరాలన్నీ సరైనవో, కాదో చెక్ చేసుకోండి. ఒకవేళ వీటిలో సవరణ ఉంటే చేసేయాలి. లేదా ఉన్న వివరాలను వెరిఫై చేసుకొని నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. తర్వాత కనిపించే డ్రాప్‌డౌన్ లిస్ట్ సాయంతో డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్ చేసి సబ్మిట్‌పై క్లిక్ చేయాలి. 14 అంకెల 'అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్' వస్తుంది. దీనిద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడివరకు వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు.

## విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి..!!

**(మొదటిపేజి తరువాయి)** ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు



ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మొటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

## సభ్యత్వ నమోదులో తెదేపా సరికొత్త రికార్డు

**(మొదటిపేజి తరువాయి)** ఉన్నామంటే కుదరదు. ప్రజలు, పార్టీకి సేవ చేయకుండా పదవులు ఇమ్మనడం సరికాదు. కష్టపడనిదే ఏదీ రాదనే విషయం ప్రతిఒక్కరూ గ్రహించాలి. కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు అయ్యామని నిర్లక్ష్యం వహిస్తున్నారు. పార్టీ వల్లే ఏ పదవైనా అని గ్రహించి ప్రవర్తించాలి. పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

## భారీగా పెరిగిన సీహెచ్‌ఎస్‌ఎల్ పోస్టులు!

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ 'కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్-2024' పోస్టుల సంఖ్య భారీగా పెరిగాయి. ఈ మేరకు ఎస్సెస్సీ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఇప్పటికే టైర్ 1, టైర్ 2 పరీక్షలు పూర్తి చేసిన కమిషన్.. త్వరలోనే ఫలితాలు వెల్లడించనుంది..**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** ఇంటర్మీడియట్ అర్హతతో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్-2024' (సీహెచ్‌ఎస్‌ఎల్) పరీక్ష నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ కింద వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, మంత్రిత్వ శాఖలు, ట్రైబ్యునళ్ల తదితర సంస్థల్లో లోయర్ డివిజనల్ క్లర్క్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు మొత్తం 3,712 వరకు భర్తీ చేసేందుకు ఈ ప్రకటన జారీ చేసింది. అయితే ఈ పోస్టులను పెంచుతూ తాజాగా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది. అదనంగా 242 ఖాళీలను జత చేస్తూ కమిషన్ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 3954కి చేరింది. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలు/ శాఖల్లో అవసరాల దృష్ట్యా 3,954 సీహెచ్‌ఎస్‌ఎల్ పోస్టులను




భర్తీ చేయనుంది. ఇప్పటికే టైర్ 1 పరీక్షలు జులైలో నిర్వహించింది. దీని ఫలితాలు సెప్టెంబర్ 6న విడుదలయ్యాయి. నవంబర్ 18న టైర్ 2 పరీక్ష కూడా నిర్వహించింది. త్వరలో ఫలితాలు విడుదల కానున్నాయి. టైర్ 1, టైర్ 2 పరీక్షల అనంతరం కంప్యూటర్ టెస్ట్/ టైపింగ్ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం తుది జాబితా విడుదల చేస్తారు. నాగార్జున యూనివర్సిటీ యోగాలో ప్రవేశాలకు తుది గడువు పెంపు గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు గుది గడువును పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. తుది గడువు డిసెంబరు 16 వరకు పెంచినట్లు పేర్కొన్నారు. ఎమ్మెస్సీ రెండో సంవత్సరంలో చేరేందుకు తప్పనిసరిగా పీజీ డిప్లొమా పూర్తి చేసి ఉండాలన్నారు. మరిన్ని వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచామని, విద్యార్థులు ఆయా వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని జాన్సన్ వెల్లడించారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది..

### ఎప్పటినుంచో తెలుసా.?

**తెలంగాణ ఇంటర్ పరీక్షలు షెడ్యూల్ వచ్చేసింది. పరీక్షల చెల్లింపు తేదీలను రెండుసార్లు మార్చిన అధికారులు.. తాజాగా వార్షిక పరీక్షల తేదీలను విడుదల చేసింది. ఆ షెడ్యూల్ ఎలా ఉందంటే..**



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల నిర్వహణంపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే విద్యార్థుల పరీక్ష ఫీజుల చెల్లింపుపై రెండు సార్లు గడువు పెంచిన అధికారులు.. వార్షిక పరీక్షల తేదీలను ఖరారు చేస్తున్నారు. 2025 మార్చిలో ఇంటర్ పరీక్షలను నిర్వహించేందుకు దాదాపు అధికారులు నిర్ణయానికి వచ్చారు. మార్చి చివరి నాటికి ఇంటర్ ఎగ్జామ్స్ కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. అందుకనుగుణంగా మార్చి 3 తేది నుంచి ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ నిర్వహించాలని చూస్తున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకెండ్ ఇయర్ ఎగ్జామ్స్ కి దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం తీసుకుంటుంది. దీంతో మార్చి చివరికి పరీక్షలు పూర్తయ్యేలా ప్రణాళికలు రచిస్తున్నారు. పబ్లిక్ పరీక్షల కంటే ముందే నిర్వహించాల్సిన ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను ఫిబ్రవరిలోనే పెట్టాలే నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్, మార్చిలో పబ్లిక్ ఎగ్జామ్స్ నిర్వహించేలా తేదీలతో కూడిన షెడ్యూల్ మరోవారంలో విడుదల చేసే సూచనలు కనిపిస్తున్నాయి. డిసెంబర్ 3 నాటికి ఎలాంటి అదనపు రుసుం లేకుండా ఫీజు చెల్లించే గడువు ముగిసింది. జనవరి 2 వరకు 2000ల రూపాయల జరిమానాతో ఎగ్జామ్ ఫీజు చెల్లించేందుకు గడువు ఉంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తి చేయడంపై ఫోకస్ పెట్టిన ఇంటర్ బోర్డు.. పరీక్షల షెడ్యూల్ ఇచ్చి రివిజన్ కి వెళ్లే పనిలో పడింది. మరోవైపు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ , టెన్త్ పరీక్షల షెడ్యూల్ ఇవ్వడంతో తెలంగాణలో ఎప్పుడు ఇస్తారనే ఉత్కంఠ కూడా నెలకొంది. దీంతో వేగవంతంగా ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## రెచ్చిపోతున్న ర్యాప్ ముఠాలు..

### లక్షల రూపాయల కొల్లగొడుతున్న మాయగాళ్లు..!

**తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ మాయ మాటలతో నమ్మిస్తారు. మొత్తం డబ్బులు ముట్టగానే, అసలు నాటకం మొదలు పెడతారు.**

బాపట్ల పరిసర ప్రాంతాల్లో ర్యాప్ ముఠాలు రెచ్చిపోతున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ లక్షల రూపాయలను కొల్లగొడుతున్నారు. పోలీసులు ఉక్కు పాదం మోపుతున్న అడపా దడపా ర్యాప్ గ్యాంగ్‌ల ఆగడాలు తెరపైకి వస్తూనే ఉన్నాయి. తాజాగా జరిగిన




ఘటనలో ముప్పై మూడు లక్షల రూపాయలను అత్యంత్య తెలివిగా ర్యాప్ గ్యాంగ్ కొట్టేసింది. దీనిపై ఫిర్యాదు అందడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ర్యాప్ గ్యాంగ్ సభ్యుల కోసం గాలిస్తున్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన కల్యాణ్ చక్రవర్తి హోల్ సేల్ దుకాణం నడుపుతూ జీవిస్తున్నాడు. ఇతనికి నర్సరావుపేటకు చెందిన శ్రీను అనే రిటైల్ వ్యాపారి పరిచయం అయ్యాడు. కొద్దీ రోజులు పోయిన తర్వాత శ్రీను%ా%. తనకు తెలిసిన రత్నం అనే స్నేహితుడిని కల్యాణ్ చక్రవర్తికి పరిచయడం చేశాడు. ఆ తర్వాత రత్నం తనకు తెలిసిన వాళ్ల దగ్గర బంగారం ఉందని తక్కువ ధరకే ఇస్తారని శ్రీనుకు చెప్పాడు. శ్రీను ఈ విషయాన్ని కల్యాణ్ చక్రవర్తకి చెప్పి తక్కువ ధరకే వస్తున్నప్పుడు కొనుక్కుంటే తప్పేంటని ప్రశ్నించాడు. దీంతో శ్రీను మాటలు నమ్మిన కల్యాణ్ చక్రవర్తి ఇరవై ఐదు లక్షల రూపాయల తీసుకుని రత్నంతో కలిసి బాపట్ల సమీపంలోని మహాత్మాజీపురం వెళ్లారు. అక్కడ అప్పటికే ఉన్న రెడ్డి అనే వ్యక్తికి ఇరవై ఐదు లక్షల రూపాయలు ఇచ్చారు. త్వరలోనే బంగారం అందిస్తానని రెడ్డి చెప్పడంతో ఈ ముగ్గురు అక్కడి నుండి వచ్చేశారు. కొద్దీ రోజులు తర్వాత ఈ ముగ్గురు మరోసారి రెడ్డిని కలిశారు. అయితే బంగారం తీసుకొస్తున్నప్పుడు పోలీసులు పట్టుకున్నారని దాన్ని విడిపించాలంటే, మరో ఎనిమిది లక్షల రూపాయలు కావాలని నమ్మబలికాడు. దీంతో మరోసారి కల్యాణ్ చక్రవర్తి ఎనిమిది లక్షల రూపాయలను తీసుకుని శ్రీను, రత్నంలను వెంటబెట్టుకొని రెడ్డిని కలిశారు. అయితే అదే సమయంలో పోలీస్ దుస్తుల్లో ఉన్న నలుగురు వచ్చి వీరందరిని చూసి ఏం జరుగుతుందని ప్రశ్నించారు. అయితే పోలీసులకు విషయం తెలిసిపోయిదంటూ రెడ్డి అక్కడ నుండి అందరిని తీసుకుని వెళ్లిపోయాడు. పోలీసులు నిఘా ఉందని అందుకే బంగారం ఇవ్వలేకపోయామని రెడ్డి ఈ ముగ్గురికి మరోసారి బురిడీ కొట్టించాడు. త్వరలోనే బంగారం ఇస్తామంటూ నమ్మబలికాడు. ఇలా రోజులు గడుస్తున్నా బంగారం మాత్రం కల్యాణ్ చక్రవర్తికి దక్కలేదు. దీంతో అనుమానం వచ్చిన కల్యాణ్ తన డబ్బులు తనకు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకుండా బంగారు ఇవ్వకపోవడంతో వ్యాపారి కల్యాణ్ తాను మోసపోయినట్ల గుర్తించాడు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసిన పోలీసులు మాయగాడి కోసం వేట మొదలుపెట్టారు. బాపట్ల పరిసర ప్రాంతాల్లో కొన్ని ముఠాలు తక్కువ ధరకే బంగారం ఇస్తామంటూ వ్యాపారులను నమ్మిస్తారు. ముందు ఒరిజినల్ బంగారం చూపించి దాన్ని చెక్ చేసుకున్న తర్వాతే డబ్బులు ఇవ్వాలని చెబుతారు. బాపట్ల పరిసర ప్రాంతాల్లోనే భారీ మొత్తాన్ని తీసుకురావాలని కండిషన్ పెడతారు. వ్యాపారులు వీరిని నమ్మి డబ్బులు తీసుకొచ్చిన సమయంలో ముఠా సభ్యులు నకిలీ బంగారంతో ఎక్స్ఛేంజ్ చేసుకుంటారు. అదే సమయంలో ముఠాకు చెందిన సభ్యులే పోలీసులు దుస్తుల్లో రైడ్‌కు వచ్చినట్లు నటిస్తారు. వీరిని చూసి గ్యాంగ్ సభ్యులు పారిపోండి అంటూ కేకలు వేసుకుంటూ వ్యాపారి వద్ద నున్న డబ్బులు తీసుకొని ఉడాయిస్తారు. బాపట్ల పరిసర ప్రాంతాలపై గట్టి పట్టుండటంతో క్షణాల్లోనే అక్కడ నుండి కనుమరుగై పోతారు. అయితే వ్యాపారులు ఈ విషయం బయటకు పొక్కితే పరువు పోతుందని పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఉంటున్నారు. ఈ తరహా మోసాలనే ర్యాప్ అంటారు. వీటిని నిర్వహించే వారిని ర్యాప్ గ్యాంగ్స్ అంటారు. బాపట్ల పరిసర ప్రాంతాల్లో గతంలో చాలా పెద్ద ఎత్తున ఈ గ్యాంగ్స్ ఉండేవి. అయితే పోలీసులు వరుస వెంట కేసులు నమోదు చేయడంతో చాలా వరకూ ఈ తరహా మోసాలకు అడ్డుకట్టపడింది. అయితే అడపాదడపా ఇటువంటి మోసాలు ఇంకా చోట చేసుకుంటూనే ఉన్నాయి.

### జనవరి 10 నుండి 19 వరకు...

# వైకుంఠ ద్వార దర్శనాలు

**అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు**

**టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి**

**మచిలీపట్నం డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** శ్రీవారి ఆలయంలో అత్యంత ప్రాముఖ్యమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వచ్చే ఏడాది జనవరి 10 నుండి 19వ తేది వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం నేపథ్యంలో టీటీడీ తీసుకున్న నిర్ణయాలు దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు కానీ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు పది రోజుల పాటు రద్దు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లుగోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచన. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించబడరు. 11 నుండి 19వ తేది వరకు వీరిని దర్శనాలకు అనుమతిస్తారు. 3వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్%ఢ%గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవడం జరుగుతుంది.

### ఆయకట్టు రైతులకు...

# నీళ్లు అందించడమే మా లక్ష్యం

**కాలువ చైర్మన్ మీనుగా వెంకటేష్ వైస్ చైర్మన్ మారుతీ రెడ్డి**

**పామిడి డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ఎన్నికలు జరిగాయి అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో శనివారం సాగునీటి



ఎన్నికలు జరుగగా అందులో ఏకగ్రీవంగా కాలువ చైర్మన్గా పామిడి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన మెయిన్గా వెంకటేష్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైస్ చైర్మన్గా గజనం పల్లి గ్రామానికి చెందిన మారుతి ప్రసాద్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం పట్టణంలో ఉన్నటువంటి నందమూరి తారకరామ విగ్రహానికి పూలమాలలు వేసి జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం కాలువ చైర్మన్ మీనుగ వెంకటేష్ తెదేపా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అందరికీ పండుగ ప్రతిరోజు సాగుతుంది ఎందుకంటే ఎప్పటికైనా రాష్ట్ర బాగు కోరే ఏకైక నాయకుడు ఎవరైనా అంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమే అన్నారు చంద్రబాబు నాయుడుకు పవన్ కళ్యాణ్ కలిశాడంతో కూటమి ఏర్పడిన రోజే గెలుపు ఖాయం అన్నారు అందుకోసమే ప్రతి ఒక్కరూ కసితో పని చేశారు పనిచేసిన వారికి గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఎవరికి అన్యాయం జరగకుండా న్యాయం చేస్తున్నారు మేము కూడా ప్రతి ఆయకట్టు రైతుకు నీరు అందించడం లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, బి మోహన్ కృష్ణ, అప్పన్న కుమార్, హమాలీ గోపాల్ రంగనాయకులు ,మైనార్టీ పట్టణ అధ్యక్షుడు కొట్టం మాలిక్, ఓబుల్ కృష్ణ ,పల్లె శ్రీనివాసులు, దాసు ,ఓబులేష్ ,మురళి ,నారాయణస్వామి ,నల్లప్ప ,హరీష్ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## బ్రిడ్జిపై గుంతలు రోడ్డు-ఆ రోడ్డుపైనే వానరసేన



**జగ్గయ్యపేట డిసెంబర్14 సూర్యన్యూస్** పట్టణ సమీపంలోని పాలేరు బ్రిడ్జి మీద కోతులు గత 20 రోజుల నుంచి వచ్చే పోయే ద్విచక్ర వాహనదారుల మీద పడి గాయపరుస్తున్నాయి. వాటికి భయపడి వాహనదారులు స్పీడ్ గా వెళ్లడం వల్లన బ్రిడ్జి మధ్యలో గుంటలలో క్రింద పడి ప్రాణాలమీదకి తెచ్చుకుంటున్నారు. అంతేకాకుండా అవి రోడ్డు మీదే బైటయిస్తూ ట్రాఫిక్ కి తీవ్ర ఇబ్బందులు గురి చెస్తున్నాయి. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సందిగా వాహనదారులు కోరుకుంటున్నారు.

## ఆలయ శిఖరంపై చంద్రుని సాక్షాత్కారం

**జగ్గయ్యపేట డిసెంబర్14 సూర్యన్యూస్** మండలంలోని కృష్ణా నదీతీరంలోని వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం



ప్రాంగణంలో శుక్రవారం రాత్రి గరుడ సేవ ఉత్సవం జరుగుతున్న సందర్భం లో ఓ అద్భుతం ఆవిష్కృతమైంది. ఆలయ శిఖరంపై నిండు చంద్రుడు కనువిందు చేసాడు. భక్తులు తాము మొక్కుకున్న కోరికలను శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి తీర్చి నందుకు వారు స్వామి వారికి గరుడసేవ మరియు అమ్మవారి కి పల్లకీ సేవ కొంత మంది భక్తులు అఖండ దీపంతో ఫౌజుల సేవ భక్తిశ్రద్ధలతో పాటలతో భజనలు చేస్తూ ఆలయం చుట్టూ తిరుగుతున్న సమయంలో ఆలయ ముఖద్వారం వద్ద ఈ దృశ్యం సాక్షాత్కరించడంతో ఈదృశ్యాన్ని వీక్షించిన భక్తులు తన్మయులయారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం

**హొళగుంద డిసెంబర్ 14 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక డిగ్రీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు సర్పంచి చల్వాది రంగమ్మ



తనయుడు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక దిడ్డీ కాలనీ లోని కొంతమయ్య తాత గుడి నుండి దిడ్డీ కాలనీ వరకు, మరియు 2వ వార్డు నందు గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, వార్డు సభ్యులు చిన్న మల్లయ్య, వీరేష్ ,మల్లయ్య, సర్పంచ్ తనయుడు చలువాది పంపాపతి, జనసేన నాయకులు వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**ఏపీ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్** విజయవాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నందు శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన వీరంకి గురుమూర్తి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలియజేస్తూ రాష్ట్రమంతటా మద్యం షాపులలో వెనుకబడిన గౌడ కులస్తులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించినది




కూటమి ప్రభుత్వమని వీరంకి గురుమూర్తి పలుమార్లు ఉమ్మడి కృష్ణా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని.రాష్ట్ర బీసీ ఫెడరేషన్ డైరెక్టర్ గా, 2014 - 19 వ సంవత్సరంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డైరెక్టర్ గా ఎన్నో సేవలను అందించారని.తెలుగుదేశం పార్టీలో వీరంకి గురుమూర్తి సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గా ఆయనను నియమించడం చాలా సంతోష దాయకమంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

### పవర్ లిఫ్టర్ విజేతను అభినందించిన...

## శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్:** ఇటీవలే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలలో జగ్గయ్యపేట పట్టణం



22 వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్ 93 కేజీల విభాగంలో ఎక్విప్డ్ ప్రథమ స్థానం గోల్డ్ మెడల్ ను, అన్ ఎక్విప్డ్ లో తృతీయ స్థానంలో బ్రౌన్జ్ మెడల్ ను సాధించాడు. ఈ సందర్భంగా శనివారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య సురేష్ ను అభినందించి మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కి, అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ దొడ్డ దినేష్, ఐ జిమ్ కోచ్ కొండ కు సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు,గడ్డం రాంబాబు,తునికిపాటి శివ, తన్నీరు గోపీనాథ్,గంజనబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### గోనెగండ్ల MLHP కాల్వ ప్రెసిడెంట్

# ఏకగ్రీవం ఎన్నిక



**గోనెగండ్ల డిసెంబర్ 14 సూర్య న్యూస్** సాగునీటి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా గోనెగండ్ల మండలం అల్వల గ్రామానికి చెందిన కురువ శ్రీనివాసులు MLHP కాల్వ ప్రెసిడెంట్ ఏకగ్రీవం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శివశంకర్ తెలిపారు.అనంతరం ఎన్నికల అధికారిని ధ్రువీకరణ పత్రం అందజేశారు. MLHP కాల్వ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు చివరి ఆయకట్టు భూముల వరకు నీళ్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఏకగ్రీవానికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మహానంది దర్శనం వేళల్లో మార్పులు

**మహానంది డిసెంబర్ 14 సూర్య న్యూస్:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనం వేళల్లో మార్పులు చేసినట్లు ఆలయ ఈవో



శ్రీనివాసరెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఉదయం మహా మంగళ హారతుల నుంచి రాత్రి 9:30 గంటల వరకు స్వామి అమ్మవారు దర్శనం ఉంది. నేటి నుంచి ఉదయం మహా మంగళహారతుల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు దర్శనం ఉంటుంది. 12:30 గంటల నుండి రెండు గంటల వరకు ఆలయం మూసివేయడం మూసి వేయడం జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు యధావిధిగా దర్శనం ఉంటుందని ఆయన తెలిపారు.

### రెండో రోజు కొనసాగిన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి

## శానిటేషన్ కార్మికుల నిరసన

**మచిలీపట్నం డిసెంబర్ 14.సూర్య న్యూస్ :** ఏటియుసి అనుబంధ సంస్థ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి లో




పనిచేయుచున్న శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ చేపట్టిన నిరసన రెండో రోజు శనివారం కొనసాగింది గత కొన్ని సంవత్సరాల నుండి శానిటేషన్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని ఆందోళన చేయడంతో పాటు ఉన్నతాధికారులకు వినతి పత్రాల ద్వారా మొర పెట్టుకోవడం జరిగింది కానీ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఏమాత్రం ముందుకు రాకపోవడంతో శానిటేషన్ కార్మికులు ఉద్యమ బాట పట్టారు ఈ ఉద్యమం ఈనెల 17వ తేదీ వరకు నిరవధికంగా నిర్వహిస్తున్నట్లు సి నగర కార్యదర్శి ఓఎల్ రావు తెలిపారు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జెన్ను లక్ష్మీ కమల దుర్గ శివ లలిత లాజరమ్మ నాగలక్ష్మి వెంకటలక్ష్మి రమణ అంజలి నిర్మల దుర్గ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రని పరామర్శించిన ఇన్ ఛార్జ్ మంత్రి సుభాష్

**మచిలీపట్నం డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** రాష్ట్ర మైన్స్ & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కృష్ణాజిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. మంత్రి రవీంద్ర సోదరుడు



వెంకట రమణ గత మూడు రోజుల క్రితం మృతి చెందగా ఇన్ ఛార్జ్ మంత్రి సుభాష్ పరామర్శించి వెంకట రమణ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. వెంకట రమణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులకు....

## కరపత్రం అందజేసిన - ఏఐవైఎఫ్

**రాయదుర్గం డిసెంబర్ 14 సూర్య న్యూస్** జిల్లా మహాసభలను విజయవంతం చేయండి, శనివారం రాయదుర్గం పట్టణంలోని జనవరి 6 7న పట్టణంలోని జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పాల్గొనాలని



ఏవైఎఫ్ కరపత్రం ప్రభుత్వ విప్ కు అందించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ సభకు నన్ను ఆహ్వానించడంతో చాలా సంతోషం అన్నారు, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమాజంలో జరుగుతున్న అసమానతలను ఎప్పుడు ప్రశ్నించాలని పేదరికం దరిద్ర్యం నిరుద్యోగ సమస్యలపై విద్య వైద్యం ఉపాధి హక్కుల సాధనకై ఉద్యమిస్తున్న అఖిలభారత యువజన సమైఖ్య ఏ ఐ వై ఎఫ్ అనంతపురం జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఒక కార్యక్రమానికి పాల్గొంటారని తెలిపారు, ఆహ్వానించడానికి వెళ్లిన సిపిఐ తాలూకా ప్రధాన కార్యదర్శి నాగార్జున ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కుమార్, కోట్రెష్, రాయదుర్గం పట్టణ ఏఐవైఎఫ్ నాయకులు, పవన్, జునైదు, అబూ, కిషోర్, పవన్, కుమార్, అమన్ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

### చివరి ఆయకట్టు భూముల వరకు...

# నీళ్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం

**నీటి సంఘాల ఎన్నికల్లో.. కూటమి ప్రభుత్వం హవా**

**మహానంది డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** నీటి వృధా అడ్డుకట్ట వేసి యాజమాన్య పద్ధతుల ద్వారా చివరి ఆయకట్టు భూములకు నీళ్లు అందించి దిగుబడులు పెంచాలని లక్ష్యంతో పనిచేస్తామని నీటి సంఘం చైర్మన్లు తెలిపారు.మహానంది మండలంలోని నీటి సంఘం ఎన్నికలు అన్ని ఏకగ్రీవం అయ్యాయి. శనివారం ఉదయం నామినేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. పోటీ ఎవరు లేకపోవడంతో పోలింగ్ అధికారి ఏకగ్రీవమైం దని తెలిపారు. తిమ్మాపురం మోడల్ స్కూల్ నందు జరిగిన ఎన్నికల్లో చైర్మన్ గా గుద్దేటి నాగరాజు, వైస్ చైర్మన్ గా దూదేకుల శివమౌళి, జిల్లా పరిషత్ పాఠశాల నందు జరిగిన ఎన్నికల్లో చైర్మన్ వెంకటేశ్వర్లు వైస్ ఛైర్మన్ చిన్న పాపిరెడ్డి, తుమ్మలపల్లి చెరువుకు జరిగిన ఎన్నికల్లో చైర్మన్ గా మలికిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ దేవరశెట్టి సుబ్బయ్య, గోపవరం



చెరువు చైర్మన్ కసెట్టి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ గంగ సాని బాల వెంకటరెడ్డి, బుక్కాపురం గ్రామంలో జరిగిన ఎన్నికల్లో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈ రామచంద్రుడు, బసాపురం చెరువు చైర్మన్ అమీర్ భాష, వైస్ చైర్మన్ వెంకటసుబ్బయ్య, అంకిరెడ్డి చెరువు అధ్యక్షుడిగా సర్వ పుల్లయ్య, ఉపాధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లకు మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు శుభాకాంక్షలు తెలియజేశారు. నీటి సంఘాల ఎలక్షన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహానంది తాసిల్దార్ రమాదేవి, వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 15 డిసెంబర్, 2024

### సాగునీటి ఎన్నికల్లో యన్డీఏ కూటమి అభ్యర్థి నల్లగౌని రామకోటి రెడ్డి

# ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**మంత్రాలయం డిసెంబర్ 14 సూర్య న్యూస్** సాగునీటి సంఘం ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గం రాంపురం ఛానల్ డబ్ల్యు వి ఎ- 1 టిబిపి యల్ యల్ సి టిసి మెంబర్ గా యన్డీఏ కూటమి అభ్యర్థి బీజేపీ నాయకుడు నల్లగౌని రామకోటి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దానికి సంబందించిన ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత ఎన్నికల అధికారి ద్వారా తీసుకోవడం జరిగింది. ఏకగ్రీవానికి సహకరించిన యన్డీఏ కూటమినాయకులందరికి ధన్యవాదాలు తెలియచేశారు.

### పిడియాట్రిక్ న్యూరాలజి లో జాతీయ స్థాయిలో

# మొదటి ర్యాంక్ సాధించిన డా ఆర్.అన్విత

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్** : స్థానిక తల్లి పిల్లల ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన అభినందన సభ లో డా. ఆర్. ఎన్. బి. చక్రపాణి డా. ఆర్. సరస్వతి ల



ద్వితీయ కుమార్తె డా. అన్విత ని డా. బొంద సూర్యారావు డా. అడ్డాల. సత్యనారాయణ లు ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా డా. చక్రపాణి మాట్లాడుతూ" డా.అన్విత చంటి పిల్లల వైద్య శాస్త్రం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని ఎయిమ్స్ వారు నిర్వహించిన పిడియాట్రిక్ న్యూరాలజి సూపర్ స్పెషాలిటీ పరీక్ష కోసం నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్ష లో మొదటి ర్యాంక్ సాధించినదని ఈ కోర్సు లో రెండు సీట్లు మాత్రమే ఉంటాయని అన్నారు.డా. అన్విత మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం చదవడం మరియు మంచి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయుల వలన ఈ ఘనత సాధించాలని అన్నారు.డా. అడ్డాల. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా పాఠాలను ఇష్టపడి చదివినట్లయితే ఎంత గొప్ప విద్య అయినా వంటపడుతుందని అన్నారు. డా. బొండ. సూర్యారావు మాట్లాడుతూ" విద్యార్థులు మొబైల్ ఫోన్ మరియు టివి వంటి వ్యాపకాలకి దూరంగా ఉన్నట్లయితే చాలా ఉన్నత స్థాయి కి చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో డా. సరస్వతి డా. చిట్ల కిరణ్ డా. భాస్కర్ తదితరులు పాల్గొని డా.అన్విత కి శుభాకాంక్షలు తెలిపారు.

### పులివెందులలో రాజారెడ్డి

# రాజ్యాంగం పోయింది

**భారత రాజ్యాంగం మాత్రమే మిగిలింది: బీటెక్ రవి**

**పులివెందుల డిసెంబర్14 సూర్య న్యూస్:** పులివెందులలో1978 నుంచి నిర్మించుకున్న మీ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పేకలించిన ఘనత మా టీడీపీ నాయకులకు,కార్యకర్తలకు చెందుతుంది.పులివెందులలో రాజారెడ్డి రాజ్యాంగం పోయింది



. భారత రాజ్యాంగం మాత్రమే ఉంది.పులివెందుల నియోజక వర్గంలో మా పార్టీ నాయకులు, కార్యకర్తలు మీసం మెలేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా మా పార్టీ అభ్యర్థులు ధైర్యంగా నామినేషన్ వెయ్యడానికి ముందుకువచ్చారు. ఇప్పుడు సాగునీటి ఎన్నికల సందర్భంగా మీ పార్టీ అభ్యర్థులు నామినేషన్ వెయ్యడానికి కూడా ఎమ్మార్వో, కార్యాలయాల దరిదాపుల్లోకి కూడా రాలేదు .అస్సలు సిస్సలు దద్దమ్మలు మీరే మేము కాదు.చేతగాని దద్దమ్మలు కాబట్టే సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా ముందు కురాలేదు మీరా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది ఇంకా సిగ్గులేకుండా భాయ్ కాట్ చేశాము అని గొప్పగా చెప్పుకుంటున్నారు.ఇది ట్రైలర్ మాత్రమే ముందుముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విధానాన్ని అవలంభిస్తాం.మీకు దమ్ముంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయండి అంటు పులివెందుల ఎమ్మెల్యే జగన్ కి,ఎంపీ అవినాష్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల ఇన్చార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

### కడపలో సాక్షి రిపోర్టర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ

# జగ్గంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 14 సూర్య న్యూస్** సాక్షి విలేఖరి పై దాడి చేయడం అమానుషమని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెలిది వేంకటరత్నం




డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్రం లో మీడియా ప్రతినిధులు పై అనేక చోట్ల పలు దాడులు జరుగుతున్నాయని జగ్గంపేట సీనియర్ రిపోర్టర్ అడబాల సుబ్రహ్మణ్యం తెలిపారు. అదేవిధంగా ఇటీవల కాలంలో మోహన్ బాబు టీవీ9 ప్రతినిధి పై దాడి చేయడం జరిగిందన్నారు. కడప జిల్లా లో నీటి సంఘం ఎన్నికలు సందర్భంగా కవరేజ్ చేయడానికి వెళ్లిన సాక్షి విలేఖరి పై దాడి చేయడం జరిగిందన్నారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒకచోట మీడియా ప్రతినిధులపై దాడులు జరుగుతున్నాయని ఈ దాడుల్ని విలేకరులందరూ ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆయన కోరారు. మీడియా ప్రతినిధులుకు అన్ని విధాలా సహాయ సహకారాలు కల్పించాలని కోరారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# రోడ్డుపైనే కేశవరెడ్డి స్కూల్ బస్సులు నిలిపివేత..!

### రాకపోకలకు ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు..!

**నంద్యాల డిసెంబర్ 14 సూర్య న్యూస్** : పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ తాలూకా పోలీస్ స్టేషన్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నిత్యం ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతంలో ఉండే కేశవరెడ్డి స్కూల్ బస్సులా వల్ల ఉదయం సాయంత్రం వేళలో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయని ప్రజలు వాపోతున్నారు వివరాలకు వెళితే నంద్యాల జిల్లా కావడంతో పాటు పట్టణ జనాభాకు తోడు వాహనాల సంఖ్య పెరిగింది. దీంతో పట్టణ ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది, నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు నూతన వచ్చిన ట్రాఫిక్ సిఐ పట్టణంలో అనేక మార్పులు తీసుకుని వచ్చి నంద్యాల రూపురేఖలను మారుస్తూ ఉంటే కేశవరెడ్డి స్కూల్ యజమాన్యం మాత్రం భిన్నంగా విద్యార్థుల కోసం ఉదయం సాయంత్రం వేళల్లో రోడ్డుపై అడ్డంగా బస్సులను నిలుపుదల చేస్తూ కేశవరెడ్డి స్కూల్ యాజమాన్యం నిబంధనలను తుంగలోకి తొక్కారు, ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా అవుతున్నాయని ప్రజలు విద్యార్థి తల్లి దండ్రులు వాపోతున్న కానీ ఏవి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న కేశవరెడ్డి స్కూల్ యజమాన్యం ప్రజలకు నిత్యం ఉపయోగపడే బ్యాంక్, పోలీస్ స్టేషన్లో, ఎమ్మార్వో ఆఫీస్లు, సబ్ రిజిస్టర్, జిల్లా కోర్ట్ , కార్యాలయాలు ఇక్కడే ఉండడంతో పాటు జిరాక్స్ దుకాణ







సముదాయాలు, ఉండడంతో ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అసలే ఇరుకుగా ఉన్న ఈ రోడ్డు మీదుగా కేశవరెడ్డి స్కూల్ బస్సులు అడ్డంగా ఉండడంతో వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతోంది శ్రీనివాస సెంటర్ నుండి జిల్లాగవర్నమెంట్ ఆస్పత్రికి వెళ్లాలంటే ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే వాహనదారులు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు,అలాగే ఉదయం సాయంత్రం ఆఫీసుకి వచ్చే వెళ్లే వేళలో రోడ్డుపై స్కూల్ బస్సులే కనపడుతూ పాదచారులు, వాహనచోదకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు వాహనదారులు ఈ రోడ్డు పక్కనే ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడం, కొందరు డ్రైవర్లు కేశవరెడ్డి స్కూల్ బస్సులను రోడ్డుకు అడ్డంగా నిలిపి వేయడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి కేశవరెడ్డి స్కూల్యాజ మాన్యంపై బస్సు డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి ట్రాఫిక్ సమస్యలను నుండి కాపాడాలని ప్రజలు అధికారులు కోరుతున్నారు.

### సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ కళాశాల పైన

# చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**హిందూపురం డిసెంబర్ 14సూర్య న్యూస్** : స్థానిక పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలను బంద్ చేయలని




ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షుడు బాబావలి మాట్లా డుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు, విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ మానసికనంగా వేధిస్తున్నటువంటి నారాయణ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన చర్యలు తీసుకుంటామని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు తప్ప నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన స్పందించి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు రాజు, హసేన్, విశ్వనాథ్, హుస్సేన్, ఆఫ్రిద్,తదితరులు పాల్గొన్నారు.

### పోలవరంలో సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన

# పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

**ఏలూరు /పోలవరం డిసెంబర్ 14 సూర్య న్యూస్** పోలవరం ప్రాజెక్టు సందర్శనకు 16వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా అమలు



చేయాలని అధికారులను ఆ దేశించారు. నేడు ఆయా ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీ లించారు. అనంతరం సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజ యవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. డ్యాం స్పిల్ వే, కాపర్ డ్యాం, డ్యాంసీపేజ్, లీకేజ్ లను పరిశీలించి, అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, బారికేడింగ్, తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని, హెలీప్యాడ్ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, జనసేన నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఇంతవరకు 101 గ్రామాల్లో

# రెవిన్యూ సదస్సులు నిర్వహణ

### అక్కడికక్కడే 150 అర్జీల పరిష్కారం:జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

**ఏలూరు డిసెంబర్14 సూర్య న్యూస్** భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లాలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా మీ భూమి మీ హక్కు పేరుతో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుల నిర్వహణపై జేసీ వివరాలు తెలియజేసారు. జిల్లాలో 28 మండలాల్లో మొత్తం 665 రెవిన్యూ గ్రామా లుండగా ఇంతవరకు 101 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. శుక్రవారం నిర్వహించిన 36 రెవిన్యూ సదస్సుల్లో 1852 మంది పాల్గొని ఆయా సమస్యలపై 305




అర్జీలను అందజేశారని, వాటిలో 34 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంతవరకు నిర్వహించిన 101 గ్రామ రెవిన్యూ సదస్సులకు 5360 మందీ హాజరై 1159 అర్జీలు ఇవ్వగా వాటిలో అక్కడికక్కడే 150 అర్జీలు పరిష్కరించబడ్డాయన్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబంధించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు.


### రాంపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా

# ఎన్నికైన కారుమంచి నారాయణ

### ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ఎన్నికైన పత్రాలను అందజేత

**మంత్రాలయం డిసెంబర్ 14 సూర్య న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటి పారుదల శాఖ అధ్వర్యంలో శనివారం నాడు రాంపురంలో జరిగిన (WUA-1) సాగునీటి సంఘం ఎన్నికలు ఆరుగురు టిసి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావ డంతో ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, జి. లక్ష్మికాంత





రెడ్డి నేతృత్వంలో రాంపురం సాగునీటి సంఘం అధ్యక్షులుగా కారుమంచి నారాయణ, ఉపాధ్యక్షులుగా జొక్కల అంజినయ్యగా ఎన్నిక కావడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ఎన్నికైన పత్రాలను సభ్యులకు అందజేశారు.

# పది..వందరోజుల వ్యవధి

### పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు...ఉత్తీర్ణత శాతం పెంచేలా వంద రోజుల ప్రణాళిక

**నంద్యాల డిసెంబర్ 14 సూర్య న్యూస్:** విద్యార్థి జీవితంలో పదో తరగతి తొలిమెట్టు ఉన్నత చదువులు అభ్యాసానికి అదే పునాది. పది పరీక్షలను ఒక సమరంగా భావిస్తారు అటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఎంతో ప్రాధాన్యంగా వీటిని పరిగణిస్తారు. తాజాగా రాష్ట్ర విద్యాశాఖ పదో తరగతి పరీక్షలు షెడ్యూల్ విడుదల చేసింది మార్చి 17 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయి అంటే ఇంకా మూడు నెలలు మాత్రమే సమయం ఉంది ఇప్పటినుంచి విద్యార్థులు పక్కా ప్రాణాలకు చదవాల్సి ఉంటుంది. పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ వందరోజుల ప్రణాళికను ఇప్పటికే విడుదల చేసింది. పదో తరగతి విద్యార్థులు అప్రమత్తంగా రాణించేలా స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుంచి మార్చి 10 వరకు ప్రత్యేక వందరోజుల ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తుంది. సంక్రాంతి సెలవులు మినహా అన్ని రోజులు అదనపు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ అదనపు తరగతుల



నిర్వహణ, పునశ్చరణ, ప్రీ ఫైనల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించాలి. పకడ్బందీగా అమలు చేస్తేనే శ్రీశైలం నియోజకవర్గం లో మూడు మోడల్ స్కూల్లు, జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో సుమారు 2000 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు వందరోజుల ప్రత్యేక ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. మరోవైపు సిలబస్ ను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలి. ఈనెల 11 నుంచి ఎస్ఏటిఎంపి-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. వీటి ఫలితాల ఆధారంగా విద్యార్థులు సామర్థ్యాలు అంచనా వేయాలి. ఫలితాల్లో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని సందేహాలు నివృత్తి చేయడంతో పాటు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నాలుగేళ్లుగా నియోజకవర్గంలో పదో తరగతి పరీక్షలు ఆశాజనకంగా లేవు. గత ఫలితాలను సవాల్ గా తీసుకొని విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణతో ముందుకు సాగాలి. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై లక్ష్యాలను అనుగుణంగా పరీక్షలు సిద్ధం చేయాలని అవసరం ఉంది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వాగ్దేవి కళాశాలలో న్యూట్రిషన్ ఫుడ్ ఫెస్టివల్

**జగ్గయ్యపేట డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** వాగ్దేవి నర్సింగ్ కళాశాలలో సెకండ్ ఇయర్ బిఎస్సి నర్సింగ్ స్టూడెంట్స్ న్యూట్రిషనల్ ఫుడ్ ఫెస్ట్ ను శనివారం ఘనంగా



నిర్వహించారుమనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఆకుకూరలు కూరగాయలు డ్రై ఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాల్లో ప్రోటీన్స్ విటమిన్స్ కార్బోహైడ్రేట్స్ అండ్ ఎంజైమ్స్ వంటి పోషక విలువలు ఏ విధంగా ఉంటాయి అనేది ప్రదర్శించారు భారతదేశంలో పోషకాహార లోపం వల్ల 60 శాతం పేద ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారు.కావున వారికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి అని అవగాహన కల్పించడం కొరకు వాగ్దేవి నర్సింగ్ కళాశాల విద్యార్థులు వివిధ రకాల పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు.జూనియర్ విద్యార్థినులకు పోషక విలువలను వివరించారు ఈ కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ సరిత, ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ ,డైరెక్టర్ కెఎస్ఆర్ ,నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీ ఈశ్వరి, ప్రవీణ,గ్రీష్మ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో పాత కేసులు పరిష్కారం

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం కేంద్రంలోని స్థానిక ఆలూరు కోర్టులో శనివారం లోకదాలతో న్యాయమూర్తి జ్యోతి అధ్యక్షతన



నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పాత కేసులను సత్వరమే పరిష్కరించవచ్చునని న్యాయమూర్తి జ్యోతి అన్నారు.ఈ నేపథ్యంలోనే ఆలూరు కోర్టు పరిధిలో ఉన్న సుమారు 249 కేసులను ఆమె పరిష్కరించారు. లోక్ అదాలత్ తో ఎన్నో కేసులలో సత్వర పరిష్కారం చేయటంతో పాటు సరైన రీతిలో బాధితులకు న్యాయం చేకూరేలా లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి కృష్ణ కిషోర్ ,న్యాయవాదులు వాయు జీవోత్తమరావు, మాధవ కృష్ణ, రవి, వివిఎం. రాజు, షేక్షావలి, లక్ష్మీకాంత్, యుగంధర్ ,ప్రవీణ్, విజయభాస్కర్, తిమ్మయ్య, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు
## పరిష్కరించుకోండి


తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీసెల్ అధ్యక్షులు కణితి మధు

**ఎటపాక డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రెవెన్యూ సదస్సుల యందు భూ సమస్యల పరిష్కరించుకోవాలని ఎటపాక మండల ఎస్టీ సెల్



అధ్యక్షులు కణితి మధు తెలియజేశారు ఎటపాక మండలంలోని ఉన్న 21 పంచాయతీలలో రెవిన్యూ సదస్సులు ఈనెల 13 నుంచి30వ తారీకు వరకు జరుగుతాయని ప్రభుత్వ పట్టా భూములకు సంబంధించిన అనేక సమస్యలు మండలంలో ఉన్నాయని ప్రజలంతా ఈ యొక్క సదస్సుల ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం మండల అధికారులను ప్రజల వద్దకే ఈ కార్యక్రమం ద్వారా తీసుకొస్తుందని ఇది మంచి ప్రభుత్వం అని తెలియజేయటానికి ఇది ప్రజల ప్రభుత్వం అని వేరే చెప్పనవసరం లేదని తెలియజేశారు మునుపెన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల యొక్క అభివృద్ధికై నిరంతరం పాటుపడుతున్నారని తెలియజేశారు గడిచిన ఆరు నెలల పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని ముందు వచ్చే ఐదు సంవత్సరాలలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో అభివృద్ధి పథంలో ఉంటుందని తెలియజేశారు. ఈ రెవిన్యూ సదస్సుల కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు సమస్యల పరిష్కార దిశగా మండల ప్రజలకు తెలియజేసి వారి యొక్క భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల కూటమి నాయకులందరికీ కణితి మధు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు



**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో దత్త జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఐదు గంటలకు ఆలయంలోని దత్తాత్రేయుడి, నాగసాయి విగ్రహానికి పంచామృతములు,పండ్ల రసాలతో అభిషేకములు జరిపారు. అనంతరం పల్లకి ఉత్సవం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్,కోశాధికారి మట్టయ్య, సోమన్న, జానకి రాముడు, ఒంగోలు వెంకటేశ్వర్లు, జగన్నాధరావు, పందిరి సత్యనారాయణ, అంజిబాబు, విక్రమ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు రక్షించుకుందాం




**రాయదుర్గం డిసెంబర్ 14 సూర్య న్యూస్** విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ నియంత్రణ లో ఉన్న దేవాలయాల్లో అన్నింటిని ప్రభుత్వ ఆధీనం నుండి విడిపించి అర్చకులకు స్థానిక కమిటీలకే అప్పగించాలని పోరాటం చేస్తున్నదని అన్నారు.ఈ విషయమై జనవరి ఐదో తేదీన విజయవాడలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు జరుగుతుందన్నారు, శనివారం రాయదుర్గం పట్టణంలోని దేవిరెడ్డిపల్లి రాజేష్అధ్యక్షులు,విశ్వ హిందూ పరిషత్, మాట్లాడుతూ, చర్చించడానికి ఆదివారం ఉదయం 10 గంటలకు రాయదుర్గం పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానంలో అర్చకుల సమావేశం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమానికి రాయదుర్గం ప్రాంతంలో ఉన్న అర్చకులు అందరూ తప్పకుండా హాజరవ్వాలని కోరుతున్నాం.

# జర్నలిస్టు రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

**జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి...జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి**

**మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు APWJU ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డిమాండ్**

**అనంతపురం డిసెంబర్ 14సూర్య న్యూస్** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని వీటి నివారించేందుకు జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని జర్నలిస్టులపై దాడులకి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించే విధంగా బెయిల్ కూడా లభించని విధంగా చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు.అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ వద్దగల అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్కింగ్ జర్నలిస్టులు సాక్షి విలేకరులపై నిన్న కడప జిల్లా పులివెందులలో జరిగిన దాడికి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యని ఇటువంటి చర్యలు వల్ల మీడియా స్వేచ్ఛను హరించడమే అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు ఆలోచించి జర్నలిస్టుల మీద దాడులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ దృష్టి సారించాలని



జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జర్నలిస్టు యూనియన్లతో మాట్లాడి జర్నలిస్టులు కూడా ఐకమత్యంగా ఉద్యమాలు చేయాలని రాబోవు రోజుల్లో అనంతపురం జిల్లాలో జర్నలిస్టుల జేఏసీ ఐక్యవేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని యూనియన్లను ఒక వేదిక మీదకు తెచ్చి పోరాటం చేస్తామని మచ్చా రామ లింగారెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రామాంజ నేయులు ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు, పయ్యాల ప్రవీణ్ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మెర విజయరాజు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశులు, ఐజేయూ సభ్యులు బిడ శ్రీనివాస్ రెడ్డి, దళిత గిరిజన నాయకుడు సాకే హరి, సాకే జానీ త్యాగరాజు, సాయి, రఘు, సాక్షి ప్రతినిధులు శివారెడ్డి, సాక్షి ఎడిషన్ ఇంచార్జ్ మహేష్ రెడ్డి, నగేష్, బాలు, విరేష్, వేణు ఇతర జర్నలిస్టులు పెద్ద ఎత్తున ప్రింటు & ఎలక్ట్రానిక్ మీడియా సాక్షి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని కమ్మేసిన పొగ మంచు





**ప్యాపిలి డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** ప్యాపిలి పట్టణాన్ని శనివారం పొగమంచు కమ్మేసింది. ఉదయం 8 గంటలు అయినప్పటికీ సూర్యోదయం కనిపించలేదు. వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు. ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు పొగ మంచుతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. వృద్ధులు, పిల్లలు చలి తీవ్రతకు ఇంట్లో నుండి బయటకు రావడానికి జంకుతున్నారు. ఉదయాన్నే ఇంటి తలుపులు తెరిచిన వారందరూ సరికొత్త అనుభూతికి లోనయ్యారు. ఎదురుగా ఏముందో కనిపించలేదు.ఎటుచూసినా దట్టమైన పొగమంచు కప్పేసింది. అది ఎంతలా అంటే...కళ్ళముందు ఉన్న మనిషి కూడా కనపడనంతలా, మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లిన వారు ఈ దృశ్యాలను మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవడానికి ఆసక్తి కనపరిచారు. వాహనదారులు, పాదచారుల అవస్థలు వర్ణనాతీతం. ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించక వాహనదారులు భయంభయంగా ప్రయాణించారు. మంచు దాటికి చలిని తట్టుకోలేక అక్కడక్కడా చలిమంటలు వేసుకొని ప్రజలు కనిపించారు . పట్టణ యువకులు ఊటీని తలపించేలా వున్న ఈ మంచు అందాలను సెల్ ఫోన్ లో బంధించి సోషల్ మీడియా లో వైరల్ చేస్తున్నారు.

### రాష్ట్రంలో రైతన్నలు ఉన్నారని వైయస్సార్సీపి నాయకులకు
## ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? ప్రత్తిపాటి

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14సూర్య న్యూస్** జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతన్నలకు మద్దతు ధర కోసం , పంట నష్టపరిహారం కోసం తెలుగుదేశం పార్టీ రోడ్డెక్కి నిరసనలు



తెలియజేసే వరకు కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు కూడా రాని వైఎస్ఆర్సిపి నాయకులు,ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా పూర్తి కాకుండానే రైతు సోదరులకు ఏదో అన్యాయం జరుగుతుందంటూ రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి వర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.గడచిన అయిదేళ్లలో రైతన్నలకు కనీస పంట నష్టపరిహారం చెల్లించలేదు, గిట్టుబాటు ధర కూడా ఇవ్వలేదు, అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు గారు క్రాప్ ఇన్సూరెన్స్ పై నిలదీస్తే,అప్పుడు ఆగమేఘాల మీద చెల్లించడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో హార్టికల్చర్ ని పూర్తిగా నిర్వీర్యం చేశారు.రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేకుండా చేశారని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.నాడు జగన్ రెడ్డి అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ఒక్కొక్క రైతుకు కేవలం పదమూడున్నర వేల రూపాయలు మాత్రమే చెల్లించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు వేల రూపాయలు పోను మిగిలిన ఏడున్నర వెయ్యి మాత్రమే జగన్ రెడ్డి ప్రభుత్వం చెల్లించి రైతులను మోసం చేసిందని వారు తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే రైతన్నలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, పంట కొనుగోలు చేసిన వెంటనే 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ఇవన్నీ ప్రతిపక్ష వైఎస్ఆర్సీపీ నేతలకు కనిపించకపోవడం దురదృష్టకరమని వారు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడమే కాకుండా,రైతన్నలకు ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని, రాష్ట్రాన్ని జగన్ రెడ్డి అప్పులలో ముంచినా, అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రైతుల కోసం,రైతన్నల శ్రేయస్సు కోసం వడివడిగా అడుగులు వేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ,నిన్న రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు చేసిన ధర్నా కార్యక్రమాన్ని ఖండిస్తూ ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడటం జరిగింది.

### కష్టపడే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడు
## గుర్తింపు ఉంటుంది: ప్రత్తిపాటి

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14సూర్య న్యూస్** మై టిడిపి యాప్ ద్వారా వస్తున్న కంటెంట్ ను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్న తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా



యాక్టివిస్టులకు ఈరోజు ప్రత్తిపాటి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది.ఆరు నెలల తెలుగుదేశం పార్టీ పాలనలో సాధించిన ఘన విజయాలను, ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి వైఫల్యాలను ఎండగడుతూ మై టిడిపి ఆప్ లో వస్తున్న కంటెంట్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అత్యధిక పాయింట్లు సంపాదించిన సోషల్ మీడియా యాక్టివిస్టులు 14 మందికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుండి వచ్చిన బహుమతులను తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు, గౌరవనీయులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈరోజు బహుమతులు అందుకున్న వారికి ప్రత్తిపాటి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ తరఫున వారి సేవలను సోషల్ మీడియాలో అందించి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానించిన
## కమిటీ సభ్యులకు ధన్యవాదాలు

ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్** నందిగామ పట్టణం పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు మరియు మాగల్లు గ్రామం నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో శుక్రవారం నాడు రాత్రి సంఘస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, దైవ సేవకులు మరియు కూటమి నేతలతో




కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఏపీ ప్రభుత్వ విప్ శాసనసభ్యులుగా ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషదాయకం డిసెంబర్ నెల అంటేనే సంబరాలు ప్రారంభమవుతాయి దేవాది దేవుడు మానవ రూపంలో ఈ లోకానికి రావడం తనని తాను తగ్గించుకొని ఈ లోకాన్ని సృష్టించిన దేవుడు బంగారు భవనంలో జన్మించవచ్చు ఎంతో మంచి ప్రదేశం లో జన్మించవచ్చు కానీ ఒక పశువుల తొట్టెలో జన్మించడంలోనే అర్థం చేసుకోవచ్చు దేవుని తగ్గుదల ఎలా ఉన్నదని.క్రీస్తు రూపం ప్రేమ,దయ,సేవ అని వీటిని అనుసరించు వాడే క్రైస్తవుడని ఈ సందర్భంగా తెలియజేశారు. పరిశుద్ధాత్మ ద్వారా ఆయన జన్మించారని అది గ్రంథాలలో వ్రాయబడినదని, ఒక గ్రామం కాదు ఒక ప్రాంతం కాదు ఒక రాష్ట్రం కాదు ఒక దేశం కాదు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో అన్ని భాషలు మాట్లాడే వారు అన్ని కులాలు, మతాలు,జాతుల వారు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### లింగాల మండలం సాగునీటి సంఘం అధ్యక్షునిగా...
# ఏకగ్రీవంగా ఎన్నికైన దేవి రెడ్డి, గురువిరెడ్డి





**లింగాల డిసెంబర్14 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటి పారుదలశాఖ, ఆధ్వర్యంలో శనివారం నాడు, లింగాల మండలం పెద్దకుడాల, గ్రామ,పంచాయతీలో జరిగిన (డబ్ల్యూ ఏ-1) సాగునీటి సంఘం ఎన్నికలు టిసి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు, తెదేపా మండల ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి, మండల కన్వీనర్ యమ్మనూరు విశ్వనాథరెడ్డి, నేతృత్వంలో లింగాల మండలం, రామాపురానికి చెందిన దేవి రెడ్డి గురివిరెడ్డి,ని నీటి సంఘం అధ్యక్షునిగా, మరియు దొండ్లవాగు గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డిని ఉపాధ్యక్షుని ఎన్నిక కావడం జరిగింది. అనంతరం లింగాల మండలం ఎమ్మార్వో ఈశ్వరయ్య చేతుల మీదుగా, ఎన్నికైన పత్రాలను సభ్యులు అందజేశారు.

# చిన్నారుల క్యాలెండర్ ప్రారంభం



**ఆత్రేయపురం డిశంబర్ 14సూర్య న్యూస్ :** మండలం ర్యాలి గ్రామానికి చెందినటువంటి శ్యామ్ జాదుగర్ మాయా ఈ బడి ఆధ్వర్యంలో చిన్నారులు సొంతంగా తయారు చేసి క్యాలెండర్ లను శ్యామ్ జాదుగర్ ప్రారంభించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులకు విద్యా సామాగ్రిని లండన్ ఫిజియోథెరపీస్ట్ మోహిత్ సీతా బహుకరించారు. వీటిని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, గవర్నర్లకు డిప్యూటీ ముఖ్యమంత్రికి, అధికారులకు పంపించనున్నట్లు చిన్నారులు తెలిపారు.


## కళాశాల సీసీ రోడ్డు...
# నిర్మాణ పనులు ప్రారంభం

**కుక్కునూరు డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** మండలంలో పల్లెల్లో మట్టి రోడ్ల రూపురేఖలు మారుతున్నాయి. ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అందుకు అనుగుణంగా మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని కుక్కునూరు పంచాయతీలోని కళాశాల రోడ్డులోని సీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం నాడు ప్రారంబించారు . గత ప్రభుత్వ పాలనలో నోచుకోని రోడ్డు నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వము వచ్చిన ఆరు నెలలలో మండలంలోని మారుమల పల్లెలో సైతం అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఇలా వేగవంతంగా అభివృద్ధి పనులు ప్రారంభం అవ్వడం శుభ పరిణామం అని రానున్న కాలంలో ఎమ్మెల్యే చిర్రి బలరాజు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధి,అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని నిరూపిస్తామని అదేవిధంగా ఈ రోడ్డు నిర్మాణానికి ముందు ఈ రహదారి గుండా స్థానిక కేజేబీవీ స్కూలు, వ్యవసాయ కార్యాలయం, ఎంఈఓ ఆఫీస్, జూనియర్ కాలేజ్, విద్యుత్ కార్యాలయం మరియు కిష్టరం గ్రామం ఉన్నందున ఈ రోడ్డు వాళ్ల అందరికి ఉపయోగంకరం అని దీనిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఈ రోడ్డు సీసీ నిర్మాణం చేపట్టామని కుక్కునూరు మండల టిడిపి అధ్యక్షులు నాగేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని ఉప్పేరు, అమరవరం, కొండపల్లి, దాచారం పంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణం జరిగింది .గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో భిన్నమైన అభివృద్ధి చేసీ చూపిస్తామని జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు,జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ , టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ కుచ్చర్లపాటి రమణ రాజు , పులి శ్రీనివాసరావు జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ,మొదుంపరపువెంకన్నబాబు,సీతారామయ్య , గంధం నాగరాజు, టీడీపీ నాయకులు మధుర వెంకటరమణ , బొల్లి కృష్ణార్జున, కరేటి అప్పారావు,నరుకుల్లాసత్యనారాయణ,సత్యనారాయణ సరిహద్దు,సుర్ల సూర్యం , ముప్పాల సుబ్బారావు, మడకం నాగేశ్వరరావు , పుప్పాల వాసు, సురేష్, నాగేశ్వరరావు, నరేంద్ర రాజు , మాచర్ల రమణయ్య, ఈశ్వరమ్మ ,అంగిరేకుల బాలాజీ, రామ్ శెట్టి మోహన్ రావు , తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఎల్సిడిపి 50 సాగునీటి సంఘ అధ్యక్షుడిగా
# మహేష్ గౌడ్ ఎన్నిక

**హొలగుంద డిసెంబర్ 14 సూర్య న్యూస్:** మండలంలోని సులువాయి గ్రామ పరిధిలో ఉన్న ఎల్ ఎల్ సి కాలువ 50వ డిపి సాగునీటి సంఘం ఎన్నికలలో టి సి చైర్మన్ గా మహేష్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర కూడా ఆదేశాల మేరకు సాగునీటి సంఘం ఎన్నికలలో తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి టి సి చైర్మన్ మహేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతల కోసం నిరంతరం కృషిచేసి రైతన్నలకు సకాలంలో పంట దిగుబడి సమయంలో సాగునీరు అందించేలా కృషి చేస్తామని. కూటమి ప్రభుత్వానికి మరియు స్థానిక నేతలకు గ్రామాభివృద్ధిలో సైతం మంచి పేరు తీసుకువస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆలూరు స్థానిక తెదేపా కార్యాలయంలో ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ను కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాఘవేంద్ర చౌదరి మల్లికార్జున కుబేర్ గౌడ చాకలి గోపాల్ చాకలి బసవరాజు హుసేని కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్14 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఊర చెరువు బుద్ధ విహార్ వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నట్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.శనివారం ఎమ్మెల్యే వాకింగ్ ట్రాక్ ను పరిశీలించారు. ఇటీవల చెరువులో నీటిలో విపరీతంగా పెరిగిన తూటు కాడను తొలగించడం జరిగిందని, తొలగించిన తూటుకాడను వాకింగ్ ట్రాకపై పడవేయటంతో వాటిని తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేయడంతో పాటు ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. వాకింగ్ ట్రాక్ కు రెండువైపులా ఆహ్లాదకరంగా పచ్చదనాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మున్సిపల్ వాకింగ్ ట్రాక్ ను దశలవారీగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.అలానే వచ్చిన వాకర్స్ కి కూర్చోవడానికి వీలుగా బెంచీలు, ఓపెన్ జిమ్, మినీ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, ఇర్రీ నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు,కర్ల జోజి, తమ్మిశెట్టి నరసింహారావు,సతీష్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ మల్లాది ప్రసాదరావు కు గద్దర్ జాతీయ సేవా పురస్కార్

**రెడ్డిగూడెం డిసెంబర్ 14 సూర్య న్యూస్** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆద్వర్యంలో డిసెంబర్ 12న సామాజిక, స్వచ్ఛంద రంగాల్లో సమాజ సేవకు అంకితమై పనిచేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డుల ప్రదానోత్సవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా పి.గన్నవరంలో సాయి తేజ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు సామాజిక ఉద్యమ నేతగా,జర్నలిస్ట్ గా మరియు భారత్ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శిగా, మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుగా గ్రామీణ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సమాజ సేవకు అంకితమై ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు సేవలను గుర్తించి గద్దర్ జాతీయ సేవా పురస్కారం (సేవరంగం) 2024 ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక రథసారథి డాక్టర్ గుమ్మడి వెన్నెల మరియు పి.గన్నవరం శాసనసభ్యులు గిట్టు సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు అందుకున్న డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, జర్నలిస్టుగా, మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులుగా నేను చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందించిన మమత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ మరియు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గద్దర్ జాతీయ సేవా పురస్కార్ అందుకున్న మల్లాది ప్రసాదరావును జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు.



# గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. టిజిపీఎస్సీ నిబంధనల మేరకు ఆదివారం 15 మరియు సోమవారం 16 తేదీలలో జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13465 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరుకానున్నారని ఇందుకు కొత్తగూడెం పట్టణంలో మొత్తం 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులందరూ పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఎటువంటి పొరపాట్లకు తాగు లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## ఎపెక్స్ ఎస్తటిక్ హాస్పటల్ను...
# ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు


**ఆత్రేయపురం డిశంబర్ 14 సూర్య న్యూస్ :** రావులపాలెం రింగు రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎపెక్స్ ఎస్తటిక్ హాస్పటల్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారం భించారు. అలాగే ప్రగతి నర్సింగ్ హోమ్ లో ఎన్టీఆర్ వైద్య సేవలను పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కె వి సత్యనారాయణ రెడ్డీ, గుత్తుల పట్టాభి రామయ్య, చిలువూరి సతీష్ రాజు, డాక్టర్లు, పడాల కొండారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆయకట్టకు నీళ్లు అందించడమే...
# మా లక్ష్యంగా పనిచేస్తాం

**చిలమత్తూరు (రూరల్) డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా కూటిన ప్రభుత్వం తరఫున నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. చిలమత్తూరు పెద్ద చెరువుకు జె.కిషోర్ కుమార్ ప్రెసిడెంట్ గాను జి ముద్దన్న వైస్ ప్రెసిడెంట్ గానూ ఎన్నికల్లో ఏకగ్రీవం కాగా చిలమత్తూరు పంచాయతీ పాత చామలపల్లి చెరువుకు కె విశ్వనాథ్ రెడ్డి ప్రెసిడెంట్ గాను కూరాకుల ఆదినారాయణ వైస్ ప్రెసిడెంట్ గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పెక్కాల చెరువు కీ ప్రెసిడెంట్ బి శివప్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ, ప్రెసిడెంట్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు మరియు రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లే విధంగా మా నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు అదేవిధంగా పార్టీ నాయకులు జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అనే నినాదాలు చంద్రబాబు నాయుడు నాయకత్వం పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నందిషప్ప అశ్వత్థప్ప నాగేంద్ర ఖలీమ్ ఎన్ బి కె రామంజి, బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి అనూష, మామ నాగరాజ్ యాదవ్, జి నారాయణ స్వామి, ఎం రాజప్ప, నరేంద్ర, ఎన్ ఆదెప్ప,తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆయకట్టు రైతులకు
# అండగా ఉంటా..

- డబ్ల్యూయుఎ-4 ప్రెసిడెంట్ మిక్కిలి నేని ప్రసాద్

**హొలగుంద డిసెంబర్ 14 సూర్య న్యూస్:** తుంగభద్ర ఎల్ఎల్సి దిగువ కాలువ కింద ఉన్న ఆయకట్టు రైతులకు అండగా ఉండి వారి సాగునీటి సమస్యలపై సత్వరమే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కారం చేస్తానని డబ్ల్యూయుఎ – 4 ప్రెసిడెంట్ మిక్కిలి నేని ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో అధికారులు ఎన్నికల నేపథ్యంలో తలమునకల య్యారు. అనంతరం ఎంతో ఉత్కంఠ భరితం గా సాగిన ఈ ఎన్నికలలో ఏకపక్షంగా తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్, ఈబిజీ గోవిందు గౌడ్, అబ్దుల్ సుభాన్, డి ఎస్ భాషా, ఎస్ పంపాపతి, ఏరిస్వామి, జాకీర్, మోయిన్, తదితరుల సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాగునీటి సంఘం ఎన్నికలు ఎల్ఎల్సి ఏఈ ఈశ్వర్ అధ్యక్షతన సజావుగా సాగాయి. ఈ ఎన్నికలలో చివరిగా డబ్ల్యూ యు ఎ – 4 ప్రెసిడెంట్ గా మిక్కిలినేని ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా జొండే రామచంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అనంతరం గెలుపొందిన డబ్ల్యూ యు ఏ ప్రెసిడెంట్లకు పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మిక్కిలినేని ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎన్నికలే జరగకుండా గత ప్రభుత్వం ఆయకట్టు రైతులకు అన్యాయం చేసిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వంలో మాత్రం ఆయకట్టు రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండలుగా ఉంటుందని, సీజన్ల వారీగా వారికి అందాల్సిన సాగు నీరు చేర్చేందుకై తాము కృషి చేస్తామని ఆయన అన్నారు. అలాగే పిల్ల కాలువల మరమ్మత్తులు చేపట్టి, ఎక్కడా కూడా జలచౌర్యం జరగకుండా ప్రతిష్ట బందోబస్తును కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. తమకు అండగా ఉండి తమను ఏకగ్రీవంగా గెలిపించటంలో సహకరించిన ఆయకట్టు రైతులకు తెదేపా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ కు సైతం రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మిక్కిలినేని రమేష్, కొడాలి వేణు బాబు, మిక్కిలినేని శ్రీనివాసులు, అయ్యప్ప, బాబి, వీరన్న గౌడ,ఎల్ఎల్సి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఫలించిన
# ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వ్యూహం..!

**ఉదయగిరి నియోజకవర్గంలో150 సాగునీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నిక..!**

**టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలో దాదాపు పదవులలో కొలువుదీరిన వెయ్యి మంది..!**

**ఉదయగిరి డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వ్యూహం ఫలించింది. తొలి అడుగులోనే ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేసి రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రెండవ అడుగులో కూడా అదే జోరు కొనసాగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి నాయకులతో గత మూడు రోజులుగా సమాయత్తమై ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గంలోని సుమారు 150 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లను కైవసం చేసుకోవడం జరిగింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం పట్ల ఇటు అధికారులు, అటు నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు. దాదాపు 1000 మందికి పైగా ఉమ్మడి ప్రభుత్వంలో నాయకులు కార్యకర్తలు పదవులలో కొలువు దీరారు. కొత్తగా ఎన్నికైన వారు మా పై నమ్మకంతో గురుతుర బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవికి వన్నెతెస్తూ చెరువులు మరియు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఘంటా పదంగా తెలియజేస్తున్నారు.



## చిలమత్తూరు మండలంలో వివిధ చెరువులకు....
# సాగునీటి సంఘాలు ఎన్నికలు

**చిలమత్తూరు డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** మండలంలో చెరువు సాగునీటి సంఘాల ఎన్నికల సందర్భంగా మొరసనపల్లి సాగునీటి సంఘం జనసేన టీడీపీ బిజెపి ఉమ్మడి ప్రెసిడెంట్ గా అచ్చప్పగారి సూర్యనారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగింది ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ చిలమత్తూరు జనసేన పార్టీ నాయకులు అందరికి శుభాకాంక్షలు తెలియజేసి మాకు ఈ అవకాశం కలిపించిన హిందుపురం ఏమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి ప్రత్యేకంగా జనసేన పార్టీ తరుపున ధన్యవా దాలు తెలుపుతూ అలాగే జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ కి మా ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే మాకు సహకరించిన కూటమి నాయకులందిరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ వి.రమణ, మండల కన్వినర్ చిన్నా ప్రవీణ్, కార్యక్రమాల కమిటీ సభ్యులు అగ్గి శ్రీనివాసులు, మండల నాయకులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటశివ, ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి, సోముశేఖర్, జగదీశ్, రూపేష్, మోహన్, చాగలేరు వార్డ్ మెంబెర్స్ శంకరప్ప, లక్ష్మీనారాయణ, మొరసనపల్లి జనసైనికులు , నగేష్, నందీష్, ప్రశాంత్, సుమంత్, నవీన్, హరీష్, నరసింహ మూర్తి, భరత్, సాయి, రామ్ చరణ్, చంద్ర, మహేంద్ర, వెంకటేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



### వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ
# వైద్య సిబ్బంది నిరాశన

**వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి**

**పాడేరు డిసెంబర్ 14 సూర్య న్యూస్:** వైద్య ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పాడేరు ఐటిడిఏలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య గిరిజన మహిళ ఉద్యోగుల



సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.భూలోకమ్మ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నిరాశన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి జిల్లా మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న లంకొండ ప్రభావతి వైద్య మహిళా పై బుధవారం రాత్రి ఓ వ్యక్తి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆమెకు మద్దతుగా ఈ నిరాశ కార్యక్రమం చేయడం జరిగిందని, ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో మహిళా సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందని వైద్య సిబ్బందికి రక్షణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఆమె అన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్య సిబ్బందికి ఇటువంటి దాడులు జరగడం చాలా బాధాకరమని ఇటువంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోదాసమ్మ, సరోజిని, కృష్ణవేణి, కాసులమ్మ, బేబీ రాణి, మంగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా... సంఘ కాపరులకు బట్టలు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 14సూర్య న్యూస్ :** దుత్తలూరు మండల పరిధిలోని ఎడ్మమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ



రామచంద్రాపురం గ్రామము మరియు బుచ్చిరెడ్డిపాలెంలోని పలు ప్రాంతాలలో సేవ చేస్తున్న పాస్టర్లకు రానున్న క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, బుచ్చిరెడ్డి పాలెం న్యూ రామచంద్రాపురంలో షకీనా ప్రార్థన మందిరం నందు ఫ్రీ క్రిస్మస్ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మేరకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గ్రామాలలో సేవ చేస్తున్న సంఘ కాపరులకు ప్యాంటు షర్టు కలిగిన జత పట్టలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025వ నూతన సంవత్సరపు క్యాలెండర్స్ ను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు, పాల్గొన్నారు.

## పోడు భూముల్లో అక్రమంగా...
# చొరబడుతోన్న గిరిజనేతరులు

**145 సెక్షన్ ను ఉల్లంఘిస్తోన్న వైనం**

**చర్ల డిసెంబర్14 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర




అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... 2008 నుండి ఇప్పటి వరకు కుదునూరు, దేవరవల్లి ఆదివాసీల పోడు భూముల విషయంలో కుదునూరు గ్రామానికి చెందిన కొంతమంది గిరి జనేతరులు దౌర్జన్యంగా ఆదివాసీల పోడు కొట్టిన భూముల్లోకి చొరబడి ఆదివానులపై దాడులకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై గతంలో భద్రాచలం నబ్ కలెక్టర్ గా పనిచేసిన భవేష్ మిశ్రా ఈ పోడు భూముల విషయంలో ఇరు వర్గాల వారు ఆ భూమిలోకి వెళ్లకుండా 145 సెక్షన్ విధించారు. కానీ 145 సెక్షన్ ను గిరిజనేతరులు ఉల్లంఘించి ఆ భూమిలో కొంతమంది నాట్లు వేయగా మరి కొంతమంది ఆ భూమిని బ్లేడ్ ట్రాక్టర్లతో చదును చేయిస్తున్నారని, షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివానులకు హక్కులు ఉన్నప్పటికీ వారికే రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ ప్రాంతంలో పోడు భూములు ఆదివానులకు ఇస్తారా... గిరిజనేతరులకు ఇస్తారా అనేది ఐటీడీఏ అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏలో ఆర్డీఎస్ఆర్ సెక్షన్ లో కూడా ఫైనలిస్తే చట్టాలు మంజూరవుతాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సోయం మంగవేణి, కారం రాధాకారం మల్లయ్య సోడి భద్రయ్య కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటీ నూతన అద్యక్షుడిగా నారాయణ అప్ప ఎన్నిక

**వద్దె నారాయణ అప్పను, సభ్యులను సన్మానించిన రాష్ట్ర బీసీ సంక్షేమ & జౌళి శాఖ మంత్రి సవితమ్మ**

**సోమందేపల్లి డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** సోమందేపల్లి సాగునీటి సంఘం నూతన అద్యక్షుడిగ ఎన్నికైన వడ్డే నారాయణప్ప ను రాష్ట్ర బీసి సంక్షేమ,చేనేత,జౌళీ శాఖ మంత్రి



సవితమ్మ సోమందేపల్లి లోని తేదేపా కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగ మంత్రి నూతన అద్యక్షులకు, డైరెక్టర్లకు అభినందనలు తెలిపి,రైతుల సంక్షేమ కోసం పాటు పాడాలని పిలుపుని చ్చారు, అనంతరం సోమందేపల్లి సాగునీటీ సంఘం అద్యక్షుడు వడ్డే నారాయణకు స్వీటు తినిపించారు,అద్యక్షుడి



కుమారుడు వడ్డే శ్రీనివాసులు మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపి,స్వీటు తినిపించారు,ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శీ నీరుగంటి చంద్రశేఖర్, చల్లాపల్లి రామకృష్ణ, సోమందేపల్లి పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి,చాకార్లపల్లి శ్రీరాములు, పందిపర్తి శ్రీనివాసరెడ్డి,మాజి ఎంపిటిసిలు కిష్టప్ప,గీతానగర్ ప్రభాకర్,పూజారీ శంకర, నల్లగొంండ్రాయనిపల్లి హరికృష్ణ,వడ్డే ఆనంద్,డివి నాగేంద్ర,మద్దిలేటి,చిరంజీవీ తదితరులు పాల్గోన్నారు.

# వ్యవసాయ రంగంలో మరిన్ని పరిశోధనలు జరగాలి

**వ్యవసాయ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా...రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** రైతులకు వ్యవసాయపరంగా అన్ని విధాల మేలు జరిగేలా వ్యవసాయ విద్యలో మరిన్ని పరిశోధనలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అశ్వరావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ కళాశాలలో సాగు చేస్తున్నటువంటి మియాజాకి మామిడి సాగును, ఇతర పంటల సాగును పరిశీలించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ హేమంత్ చేపట్టే సాగు మరియు వినూత్న ప్రయోగాలు గురించి మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల కేవలం విద్యార్థులకు బోధన అందించడం మాత్రమే కాకుండా రైతులకు ఉపయోగపడేలా వినూత్న రీతిలో సాగు చేయు పంటలు మరియు రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగు చేపట్టాలన్నారు. అశ్వరావుపేటలో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచనలతో ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఈ ఈ ప్రాంతంతో పాటు ఇక్కడ రైతాంగాన్ని వ్యవసాయపరంగా మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇక్కడ వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిందని, 35 ఏళ్ల ప్రస్థానంలో 2,500 మంది వ్యవసాయ విద్యార్థులు ఇక్కడ నుంచే తయారయ్యారని గుర్తు చేశారు. ఇక్కడ నుంచి బయటకు వెళ్తున్న విద్యార్థులు వ్యవసాయ పరమైన రంగాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ అండగా నిలవాలని సూచించారు. వ్యవసాయ కళాశాల నా చిరకాల కలల పంట అని ఇతర వ్యవసాయ కళాశాలలకు దీటుగా ఈ కళాశాలను తీర్చిదిద్దడమే తన చిరకాల వాంఛ అని అన్నారు. దీనికోసం కళాశాల పూర్తిస్థాయి అభివృద్ధి కోసం అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. పంటలకు వాల్యూయేటెడ్ రావాలంటే ప్రాసెసింగ్ ప్లాంట్లను ఎక్కువ సంఖ్యలో నెలకొల్పాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం పామాయిల్ మొక్కల నుంచి బై ప్రొడక్ట్స్ పరిశోధనలు విస్తృతంగా జరగాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో కలెక్టర్,



ఎస్పీల కంటే పామాయిల్ రైతులు ఎక్కువ ఆదాయాన్ని రాబట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వరి పంటలో నెంబర్ వన్ గా నిలుస్తోందని ప్రభుత్వం వరి రైతులను మరింతగా ప్రోత్సహిస్తూ ప్రస్తుతం బోనస్ ను సైతం అందిస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వరావుపేట కళాశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు పూర్తి బాధ్యత తనదేనని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ మాది ఒక రైతు కుటుంబం అని అన్నారు.1989లో గొప్ప సంకల్పంతో ఈ వ్యవసాయ కళాశాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ఆనాడు ప్రారంభించి, ఎంతోమంది గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను తయారుచేసిందన్నారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచాలన్నారు.అశ్వరావుపేట నియోజకవర్గం లో వ్యవసాయ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు మరియు ములకలపల్లి మండలంలో ఫ్యాక్టరీ స్థాపనకు కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కోరారు. ఈ సందర్భంగా చెట్ల యొక్క ప్రాముఖ్యత తెలిపే పాటను పాడి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించారు. నిజమైన రాజు అంటే రైతేనని, సామ్రాజ్యం అంటే పంట అని అన్నారు.




వ్యవసాయంలో సామ్రాజ్యం అంటే వరి పంట దేనని మేము నూతనంగా మునగ సామ్రాజ్యం నెలకొల్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతంవ్యవసాయంలో సాగు విస్తీర్ణం తగ్గుతుందని, భూమాత నుండి మనం పంటను తీసుకుంటున్నాం కానీ,కృత్రిమంగా ఉపయోగించు ఎరువులు, పురుగు మందులు వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని మరియు భూసారం కూడా తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు సేంద్రీయ ఎరువులపై దృష్టి పెట్టి వ్యవసాయ రంగా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఐ టి టి ఏ పి ఓ రాహుల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గుతుందన్నారు. వ్యవసాయ రంగం మీదనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఊరులో మిల్లెట్స్ ద్వారా తయారు చేసే ఆహారానికి ప్రస్తుతం ప్రజలు ఇష్టపడుతున్నారు. అశ్వరావుపేట అనేది ఆయిల్ ఫామ్ కి కేంద్రంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్నమైనప్రయోగాల ద్వారానూతన వంగడాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ కళాశాల ద్వారా కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి, డాక్టర్ రాజిరెడ్డి హార్టికల్చర్ వైస్ ఛాన్సర్, పాల్వంచ డిఎస్పి సతీష్ బాబు వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థులు, వ్యవసాయ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎన్నికలో రెండు పదవులు టీడీపీకె

**రైతు ఆర్థిక అభివృద్ధి కోరే నాయకుడు చంద్రబాబు నాయుడు**

**రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు డిసెంబర్ 14సూర్య న్యూస్:** హుకుంపేట మండలంలో రైతు సంస్థ నీటి వినియోగదారుల ఎన్నికలో కొట్నాపల్లి పంచాయతీ పెద్దగరువులో అధ్యక్షులుగా కీల్లో



కృష్ణ,ఉపాధ్యక్షులుగా కొర్ర దామోదర్ నాలుగురు సభ్యులు ఏకగ్రీవంగా టీడీపీ కైవసం చేసుకుందనీ, అలాగే అడ్డు మంద అధ్యక్షులుగా మజ్జి కైలాష్ రావు ఉపాధ్యక్షులుగా ఒలేసు బొంజుబాబు నాలుగు రు సభ్యులను తెలుగుదేశం ఏకగ్రీవంగా ఎన్నుకోన్న అభ్యర్థులను రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఎన్నికైన సభ్యులకు పూలమాల వేసి సన్మానించారు .అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కె దక్కుతుందని,వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం కనీసం పట్టించుకోన్న పరిస్థితి లేదని రైతు సంస్థ నీటి సంఘం ఎన్నికలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అడ్డుమాండ ఎంపీటీసీ శెట్టి మహేష్,కొట్నాపల్లి ఎంపీటీసీ సాంబే బాలకృష్ణ కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, రాపా మాజీ సర్పంచ్ శతక బొంజుబాబు,కుమాడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు,బ్యాంకు కోపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, శోభా ధర్మ,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, మురళి, టీడీపీ యువ నాయకులు కామేష్, లక్ష్మణ్,రాజు,స్వామి,టీడీపీ మహిళల ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజి మార్గమే రాజమార్గం

**జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే





ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పీ. బాలకృష్ణ ,జూనియర్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి

**: తహశీల్దార్ శ్రీనివాస్**

**చర్ల డిసెంబర్ 14 సూర్య న్యూస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని చర్ల తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక ఎస్సీ గృహానికి ఆయన సందర్శించి నూతన మెనూ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు.ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భోజనాన్ని ఆయన పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం బోజనం అందుతుందా అని వివరాలు అడిగి తెలుసుకున్నా రు .ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ప్రతి పేద విద్యార్థి అందిపుచ్చుకోవాలని అన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ఒకప్పుడు తాము సరైన సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడ్డామని ప్రస్తుతం సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం అనేక సౌకర్యాలు అందిస్తోంది ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని సూచించారు. హాస్టల్ పరిసరాలు పచ్చదనంతో నిండి ఉన్నాయని కితాబిచ్చారు. విద్యార్థుల కోసం మంచి వాతావరణం ఏర్పాటు చేసిన సంక్షేమ అధికారి శ్రీనివాస్ వారు అభినందించారు.అంతకు ముందు జిల్లా సహాయక సంక్షేమ అధికారి కొప్పుల హన్మంతరావు వసతి గృహాన్ని సందర్శించారు నూతన మెనుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది శ్రీకాంత్, సమ్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా మాధ్యమంలో ఆధ్యాత్మిక పోటీలు

**బూర్గంపాడు డిసెంబర్ 14 సూర్య న్యూస్:** రోజు కో ప్రశ్న చొవున 50 రోజులకు 50 ప్రశ్నలు ఒక సోషల్ మీడియా మాధ్యమంలో ఒక క్విజ్ పోటీ గాయత్రి జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక తాళ్ళ గొమ్మూరు సత్యనారాయణ స్వామి ఆలయంలో సనాతన ధర్మం, పురాణాలకు సంబంధించి రెండవ టర్మ్ కాంపిటిషన్ లో రోజుకో ప్రశ్న చొప్పున 50 రోజులకు 50 ప్రశ్నలు ఒక సోషల్ మీడియా మాధ్యమంలో ఒక క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 220మంది పాల్గొనగా మొదటి బహుమతి జాదవులు అనూష, రెండవ బహుమతి రేపాక అనూష, మూడవ బహుమతి ముత్తవరవు నాగ భవానీలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. 25 ప్రశ్నలకు పైగా సమాధానాలు ఇచ్చిన వారికి గాయత్రి మాత ఫొటో, ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగిందని, దీని ద్వారా ప్రజల్లో చైతన్యం రావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం



జరిగిందని, ముమ్ముందు ఇంకా మరెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేపడతామని, మళ్ళీ మూడవ టర్మ్ కూడా త్వరలోనే మొదలవుతుందని గాయత్రి జ్యోతిష కేంద్రం వ్యవస్థాపకులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ



రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వరశురాం పరివార్ సభ్యులు హనుమంతు, రవి కిరణ్, గోవర్ధన్, ప్రమీల, ఇందు, వెనీల, రఘు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 15 డిసెంబర్, 2024

## సాగునీటి సంఘం ఎన్నికలలో
# తెలుగు తమ్ముళ్ల హవా

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి తెలుగు తమ్ముళ్లు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలలో టిడిపి తెలుగు తమ్ముళ్లు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రభంజనం సృష్టించినందుకు ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్, హొలగుంద టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, ఆలూరు టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్, హలహర్వి టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య, నగరడోన కిష్టప్ప, రామనాథ్ యాదవ్ ,అట్టేకల్ బాబు ,రఘుప్రసాద్ రెడ్డి, మిక్కిలి శివ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్ వార్డ్ నెంబర్లు మాజీ ఎంపీటీసీలు, బీవీజి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## కసాపురం శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయాన్ని
# సందర్శించిన జిల్లా జడ్జి సి సత్యవాణి

**గుంతకల్లు డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నీ దర్శించిన జిల్లా జడ్జి సి సత్యవాణి ఏ.డీ.జే అనంతపురం ఉదయం 11:30 నిమిషాలకు లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాల యాలు ప్రసన్నాంజనేయ స్వామి ,పరశురామ స్వామి, బంగారు బల్లి ,వెండి బల్లి, వినాయకుడు, ధనవంత్రి, గరుడాల వారు ,నాగుల కట్ట, గోమాత ను దర్శించి అనంతరం లక్ష్మీనారాయణ స్వామి ప్రత్యేక పూజలు కుంకుమార్చన సేవలు నిర్వహించి అనంతరం అర్చకులు నందకిషోర్ స్వామి, రాకేష్ స్వామి ,చెన్నకేశవ స్వామి మంత్రోత్సవాలతో స్వామి అమ్మవారి వస్త్రము ప్రసాదాలు చిత్రపటం స్థల చరిత్ర పుస్తకాలు ఇవ్వడం జరిగినది. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ,పరశురాముడు దంపతులు సత్యవాణి ను శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగినది. అనంతరం జడ్జి సత్యవాణి మాట్లాడుతూ దేవస్థానం చాలా ప్రశాంతంగా ఆధ్యాత్మిక చింతనలో మనశ్శాంతిగా ఉందని, భక్తులకు దేవాలయం ను నిర్మించినందుకు తలారి శకుంతలమ్మ మరియు పరశురాముడు దంపతులు మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఇంత పెద్ద రాతి దేవాలయం నిర్మించడం లక్ష్మీనారాయణ స్వామి చాలా సుందరంగా ఉన్నారని వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ,మహాలక్ష్మి చూసినట్లుగా ఉందని అన్నారు. కసాపురం రూరల్ ఎస్సై వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశులు దేవాలయం ట్రస్ట్ సభ్యులు ప్రసాద వితరణ సభ్యులు పాల్గొనడం జరిగినది.








## మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో
# నామినేషన్లు

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరి నీటి సంఘం ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కేంద్రంలో మాజీ జడ్పిటిసి, టీడీపీ సీనియర్ నాయకుడు



ఎరూరు మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో 12 మంది టీసీ నెంబర్లు వారి వారి నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల పర్వం చిప్పగిరి బస్టాండ్ నుండి జడ్పీహెచ్ స్కూల్ ఆవరణము వరకు, చిప్పగిరి ఎంపిటిసి ఎల్లంకి రజిని, టిడిపి యువ నాయకుడు పోతురాజుల రాముడు, టిడిపి నాయకులు మిరపకాయల చంద్ర, ఏరూరు హరి, కొండ గోవిందప్ప, చెరుకూరి ధనుంజయ, మాజీ ఎంపిటిసి నరసింహులు, చిప్పగిరి నాగరాజు, ఏరురు రంగముని, జనార్దన్ స్వామి, బోగేష్ స్వామి, బర్మే లక్ష్మీనారాయణ, ఎల్లంకి అమరేష్, గద్దల రామకృష్ణ, తదితరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్లు వేయించారు. ఈ సందర్భంగా చిప్పగిరి నీటి సంఘంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన చెరుకూరి ధనుంజయ ను శాలువా పుల్లదండలతో టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించి సన్మానించారు. నీటి సంఘం ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ కు, పోలీస్ సిబ్బందికి, ఎన్నికల రిటర్నరింగ్ అధికారులకు, సిబ్బందికి, కృతజ్ఞతలు తెలియజేశారు.



# రసవత్తరంగా జరిగిన నీటి సంఘం ఎన్నికలు

**నీటి సంఘం ఎన్నికల్లో వైకుంఠం శివప్రసాద్ చొరవతో అన్ని ఏకగ్రీవం ...ఏకగ్రీవం కావడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజక పరిధిలోని చిప్పగిరి మండలంలో తుంగభద్ర జలాశయ విభాగంలోని, ఆలూరు బ్రాంచ్ కెనాల్ ( ఏబిసి) కాలువ ఆయకట్టు రైతులకు శనివారం నీటి సంఘం ఎన్నికలు రసవత్తంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ చొరవతో రసవత్తంగా మారిన నీటి సంఘం ఎన్నికలు, చివరకు అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. శుక్రవారం రాత్రి చిప్పగిరి పోలీస్ స్టేషన్లో పోటీలో ఉన్న అభ్యర్థులను పిలిపించి, రాజి కుదిర్చినట్లు మండలంలో విశ్వసనీయ సమాచారం. దీంతో శనివారం చిప్పగిరి, ఏరూరు, రామదుర్గం, నీటి సంఘం ఎన్నికల్లో ఒక్కో ఎన్నికల కేంద్రంలో,12 మంది టీసీ నెంబర్లను, ఈ మూడు చోట్ల ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విలేకరులకు తెలిపారు. చిప్పగిరి నుండి చెరుకూరి ధనుంజయ ప్రెసిడెంట్ గానూ, వంకాయల సువర్ణ వైస్ ప్రెసిడెంట్ గాను ఎన్నికైనట్లు, ఎన్నికల అధికారి శ్రీధర్ తెలిపారు. అదేవిధంగా ఏరూరు నుండి మీసాల రామాంజనేయులు ప్రెసిడెంట్ గానూ, బసవన్న గౌడ్ వైస్ ప్రెసిడెంట్ గాను ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నల్ అధికారి అల్లా బకాష్ తెలిపారు. రామదుర్గం నుండి,





ప్రెసిడెంట్ గా బికె.రామచంద్రప్ప ప్రెసిడెంట్ గా ఎన్నిక కాగా, వైస్ ప్రెసిడెంట్ గా కోనంకి శ్రీనివాసులు ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి అత్తార్ బేగం విలేకరులకు తెలిపారు. దీంతో చిప్పగిరి మండలంలో మూడు చోట్ల నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా సాగాయి. ఆలూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలో 20604 ఓటర్లు ఉండగా, వారిలో స్త్రీలు 802 మంది, పురుషులు 1802 మంది ఉన్నారు. ఆలూరు బ్రాంచ్ కాలువకు ఆరు చోట్ల ఎన్నికల నిర్వహించగా హత్తిబెలగల్లు, కొక్కరచేడు, చింతకుంట, పోలింగ్ కేంద్రాలు మూడు కలిపి, చిప్పగిరిలో మూడు మొత్తం ఆరు మంది ప్రెసిడెంట్లు ను ఎన్నుకుంటారు. ఆరుమందిలో ఎవరు మెజార్టీ ఉంటే వారు 17వ తారీఖున ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్నికల్లో డిసిసి ప్రెసిడెంట్ గా ఎన్నికైతారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పోటాపోటీగా బరిలో ఉండగా, చిప్పగిరి మండలంలో వైసిపి నాయకుల ప్రభావం పెద్దగా చూపలేకపోయింది. టిడిపి అభ్యర్థులు ఏకగ్రీవం కావడంతో మండలంలో పార్టీ బలం పెరుగుతుంది అనడంలో అతిశయోక్తి లేకపోలేదు. దీంతో ఈ నెల 17 న జరిగే డీసీసీ ఎన్నికల్లో టిడిపి పార్టీకి చెందిన అభ్యర్థి డీసీసీ ప్రెసిడెంట్ అయ్యే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తుంది.

## పోటాపోటిగా ఉన్న నీటి సంఘం...
# ఎన్నికలను రాజీ చేసిన వైకుంఠం


**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా లోని చిప్పగిరి మండలంలో నీటి సంఘం ఎన్నికల రోజు రోజుకు వాడి వేడి గా జరిగే అవకాశం ఉన్నందున, రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అన్న విధంగా ఉన్న సమయంలో, టిడిపి, వైసిపి నేతలు, ముఖాముఖిగా, పోటీ బరిలో నిలిచేందుకు ఓటరు మరియు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేసుకున్నారు. అటు వంటి సమయంలో ఈ విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అటు వైసిపి నేతలతోనూ, ఇటు టిడిపి నేతలతో చర్చలు జరిపి ఇరు వర్గాల మధ్య చర్చలు విఫలం కాకుండా, సఫలం చేసి, ఆలూరు బ్రాంచ్ కెనాల్ ఎన్నికలు ఏకగ్రీవానికి కృషి చేశారు. దీంతో శనివారం వైసిపి అభ్యర్థులు నామినేషన్ వేయకుండానే టిడిపి అభ్యర్థులు మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఇరువురిని రాజపరిచి వైకుంఠం మరోసారి ఆలూరు నియోజకవర్గంలో తన పట్టు ఏమిటో అందరికీ నిరూపించుకున్నారు. నీటి సంఘం ఎన్నికల్లో ఇరువురు పార్టీ నేతల ను రాజీ చేయడంలో వైకుంఠం శివప్రసాద్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన విషయం తెలుగుదేశం రాష్ట్ర, జిల్లా నాయకుల వరకు తెలిసినట్లు పార్టీ అధిష్టానానికి ఇంటలిజెన్స్ అధికారులు సమాచారం అందించారనీ విశ్వసనీయ సమాచారం . ఆలూరు బ్రాంచ్ కాలువకు మొదట రెండున్నర సంవత్సరాలు, చెరుకురు ధనుంజయ, తర్వాత తిరిగి రెండున్నర సంవత్సరాలు కోనంకి మహేష్ కు, రెండున్నర సంవత్సరాలు పాటు పెద్దలు తీర్మానించినట్లు వైకుంఠం శివప్రసాద్ ఇరువురిని నచ్చజెప్పి సజావుగా ఎన్నికలు లేకుండా ఏకగ్రీవాలకు కృషి చేశారు. అయితే ఆలూరు తెలుగుదేశం పార్టీలో, వైకుంఠం శివప్రసాద్, వీరభద్ర గౌడ్, వేరువేరుగా ఎన్నికల సరళని శనివారం పరిశీలించడంతో, ఒకే పార్టీలో నేతలతో పాటు కార్యకర్తలకు తలనొప్పిగా మారిన విషయం అందరికి తెలిసిందే...



# మైనర్ బాలికకు లైంగిక వేదింపులు

**దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత**

**సోమందేపల్లి నవంబర్ 14 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన స్నేహలత నగర్ కు చెందిన ఓ మైనర్ బాలికకు(14) ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు అతని తండ్రి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఓ పాఠశాలలో 9వ తరగతి ఆమె చదువుతోంది. రోజూ వెంట పడి వేధిస్తూ శనివారం ఫోన్ కు ఐలవ్ యూ అంటూ మెసెజ్ పంపడు మనోవేదన తో ఆమె ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నం చేయగా తల్లిదండ్రులు గమనించి వారించారు. జరిగిన విషయం తెలియడంతో అతని ఇంటి వద్దకు వెళ్ళి దేహశుద్ధి చేసి స్టేషన్ లో అప్పజెప్పారు. కానీ పోలీస్లు కేసు నమోదు చేస్తారా లేదా వేచి చూడాల్సి ఉంది. కానీ గ్రామంలో ప్రతి హొటల్లోనూ చర్చనీయాంశంగా మారినట్లు సమాచారం..



## పెనుగొండ దర్గా జాతీయ సమైక్యతా పురస్కారం 2024
# అందుకున్న ఉమర్ ఫారూఖాన్


**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** పెనుగొండ దర్గా జాతీయ సమైక్యతా2024 పురస్కారాన్ని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ అందుకొన్నారు. దక్షిణ భారత దేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రొద్దీన్ దర్గా 752వ ఉరుసు సందర్భంగా పెనుగొండ దర్గా సందల్ మహల్ సమీపంలో వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన నేషనల్ ఇంటిగ్రేషన్ పురస్కా రాల కార్యక్రమం ఘనంగా జరిగింది. కోవిడ్ మహమ్మారి సమయంలో కుల మతాలకు అతీతంగా అంత్యక్రియలు అనాధ శవ అంత్యక్రియలు 16000 మందికి శస్త్ర చికిత్సలు, ప్రసవాలకు, తలసీమియా బాధితులకు దాతల ద్వారా రక్తదానం చేయించి సహకారం 60 సార్లు రక్త దానం చేసి,మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం లో పాలు పంచుకొన్నందుకు ఈ పురస్కారాన్నిఅఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ కు పెనుకొండ దర్గా పీఠాధిపతి సజ్జాద్ ఏ నషీన్ తాజ్ బాబా మరియు ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సలహా సలహాదారులు అహ్మద్ షరీఫ్ జస్జోత్ సింగ్ ,ఆధ్యాత్మిక గురువులు రవిశంకర్,చరిత్ర కారులు సయ్యద్ నసీర్ అహ్మద్,అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. దర్గా సందల్ మహల్ సమీపంలో సర్వమత సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీనివాససులు హాజరయ్యి తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటే నని మన కులము,మతము, జాతి,వేరైనా మనం కొలిచే దెవుడొక్కడే అని పిలుపు నిచ్చారు.ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా మనందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త,డాక్టర్ హేమలత సోదరి,బ్రహ్మకుమారి,తెలుగు ఉర్దూ ముషాయిరా కార్యక్రమం ఘనంగా జరిగింది.





# మద్దిలేటి నరసింహ స్వామి హుండీ లెక్కింపు

**రంగాపురం డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామాన వెలిసిన లక్షణాధిమంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటి నరసింహస్వామిని శనివారం నాడు అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉప కమిషనర్ ఎం రామాంజనేయులు తెలిపారు. స్వామివారి దర్శనార్థం అధిక సంఖ్యలో హాజరై అభిషేకాలు గండ దీపాలు పుట్టు వెంట్రుకలు తలనాలు వంటి మొక్కలు భక్తులు చెల్లించుకున్నారని తద్వారా దేవస్థానమునకు స్వామివారి సేవ టికెట్లు,లడ్డు ప్రసాదం,కేశఖండనం, రూము బాడుగలు విరాళాలు మొదలగు వాటి ద్వారా రూ.4,44,309/- అక్షరాలా నాలుగు లక్షల నలభై నాలుగు వేల మూడువందల తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చిందని,ఇందులో తెలంగాణా రాష్ట్రం గద్వాల పట్టణానికి చెందిన ఎన్.నవీన్ కుమార్ వీరి తాత శాంతన్న, వీరిభార్య మల్లమ్మ ల జ్ఞాపకార్థం దేవస్థాన అభివృద్ధి నిమిత్తము రూ.1,11,111/- విరాళంగా సమర్పించారని తెలియచేశారు.






# ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

**డిసీ చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎంపికైన రైతులు**

**హొలగుంద డిసెంబర్ 14 సూర్య న్యూస్:** తుంగభద్ర దిగువ కాలువ డబ్ల్యు యు ఏ సెక్షన్ 3, 4, 5,లలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక కోసం శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ ఎన్నికలకు ప్రత్యేక భద్రత చర్యలలో భాగంగా ఆదోని ట్రాఫిక్ సిఐ సుబ్బారావు, స్థానిక ఎస్సై బాల నరసింహులు పటిష్ట బందోబస్తును పోలీసులతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేశారు. సాగునీటి సంఘం ఎన్నికల కోసం ఎల్లెల్సీ చిన్న కాలువ ఏఈ ఈశ్వర్ ఆధ్వర్యంలో సాగునీటి సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించటం కోసం పోలీసులు స్థానిక నేతలు తమవంతుగా కృషి చేశారు. అయితే చిన్నపాటి సమస్యలు మినహా సాగునీటి సంఘం ఎన్నికలు మాత్రం చివరకు సజావుగా ముగిశాయి. ఇందులో భాగంగానే డబ్ల్యూ యు ఏ - 3 ప్రెసిడెంట్ గా బడే ఘర్ ఉస్మాన్, వైస్ ప్రెసిడెంట్ గా హచ్చొలిసిద్ధిక్ సాబ్ ఎంపిక కాగా,డబ్ల్యూ యు ఏ - 4 ప్రెసిడెంట్ గా మిక్కిలినేని శివప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా జొండే రామచంద్ర ఎంపిక కాగా,డబ్ల్యూ యు ఏ - 5 ప్రెసిడెంట్ గా తిక్కప్ప లు ఏకగ్రీవంగా ఎంపిక జరిగాయని ఎల్ ఎల్ సి ఏ ఈ ఈశ్వర్ అన్నారు. ఎన్నికలను సజావుగా జరిపించేందుకు సహకరించిన ప్రతి ఒక్క అధికారి నాయకులకు ఎల్ఎల్సి ఈశ్వర్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రత్యేకంగా పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు డాక్టర్ తిప్పయ్య, రాజా పంపన్న గౌడ్, ఈ బిజీ గోవిందు గౌడ్, ఎస్ పంపపతి, రైస్ మిల్ మురళి, ఉశూరు కాడప్ప, ద్వారకానాతా చారి, తోక వెంకటేష్, జాకీర్, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, అబ్దుల్ సుభాన్, ఆదాం, వలీ, మోయిన్, అత్తవుర్రహిమాన్, ఎర్రి స్వామి, వీరన్న గౌడ్, జంబప్ప, శివన్న గౌద తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# జల సంపదను కాపాడుకుందాం

**- ఎమ్మెల్యే పులివర్తి నాని**

**సాగునీటి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను అభినందించిన వైనం**

**చెరువులను అభివృద్ధి చేద్దాం - క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 14 సూర్య న్యూస్:** జల సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం ఎమ్మెల్యే





పులివర్తి నాని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలంలో సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలను అధికారులు నిర్వహించారు. చిన్న గొట్టిగల్లు చెరువు సాగునీటి విని యోగదారుల సంఘం చైర్మన్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ కే. కృష్ణ మూర్తి, సభ్యులు గురప్ప, రామూర్తి, జెరినా బేగం, కే వెంకటరమణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పడమాళ్ళమ్మ చెరువు నీటి సంఘం చైర్మన్ గా రాజేశ్వరి, వైస్ చైర్మన్ ఇందిర సభ్యులు బాలాజీ, దేవరా జులు రామచంద్రయ్య , సావిత్రి లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. జాండ్రా పేట చెరువు నీటి సాగు సంఘం చైర్మన్ గా కొండారెడ్డి, వైస్ చైర్మన్ గా సిద్ధముని, సభ్యులు సురేంద్ర రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సుబ్రహ్మణ్యం, యువ కిషోర్లు ఏకగ్రీవంగా ఎన్నికయనట్లు ఎన్నికల అధికారి సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులను ఎమ్మెల్యే పులివర్తి నాని అభినందిస్తూ శాలవాలను కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్ మాట్లాడుతూ చెరువుల మనుగడలను కాపాడుకునే విధంగా కలిసికట్టుగా మన అందరం అభివృద్ధి చేద్దామన్నారు. సాగునీటి కాలువ అనుసంధానాలతో వ్యవసాయ రైతులకు మరింతగా తోడ్పడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలఅధ్యక్షులు బెల్లంకొండ మురళి ఎన్నికల అధికారులు రేవతి రహంతుల్లా,సూర్య మోహన్,రెడ్డి షాదిక్, దీప,కిషోర్ కుమార్, మునిరత్నం,మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భావజాన్,అనంత చంద్రశేఖర్ సురేంద్ర నాయుడు, రఫీ వెంకటరమణ, విద్య కమిటీ చైర్మన్ కరీంముల్లా హరినాథ్ రెడ్డి, సురేష్ సుబ్రహ్మణ్యం, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నీరు ఇలా...తాగేదెలా...?

**5 రోజులకొకసారి నీటి సరఫరా - తాగునీటి కోసం గ్రామస్తుల ఆందోళన**

**హొలగుంద డిసెంబర్ 14 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో తాగునీటి కోసం గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే గ్రామంలో



సమ్మతగేరి పంపు హౌస్ నుంచి కుళాయిల ద్వారా సరఫరా చేయవలసిన తాగునీరు గత ఐదు రోజుల నుండి సరఫరా కావడం లేదని గ్రామస్తులు తాగునీటి కోసం పొలాలలో ఉన్న బోర్ల వద్ద పడిగాపులు కాచి తాగునీటి కోసం పలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అయితే ఈ నేపథ్యంలోనే పంపు హౌస్ నుండి సరఫరా చేసిన నీరు రంగు నీరుగా ఒండు మట్టి నీరుగా రావటంతో ఆ నీటిని ఏ విధంగా తాగునీటికి ఉపయోగించాలో అధికారులే చెప్పాలని అధికారుల తీరుపై గ్రామస్తులు మండిపడుతున్నారు. వారానికి ఒకరోజు కొళాయి నీరు వదులుతూ గ్రామస్తులకు ఇప్పటికే ఇబ్బందిలకు గురి చేస్తున్న అధికారులు, కుళాయి నీరు వదిలినా...ఇలా రంగు మారిన నీటిని సరఫరా చేయటంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని పెద్దహేట గ్రామానికి పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని వారు ఆవేదన వ్యక్తపరిచారు.

**కిర్లంపూడి మండలం లో తొమ్మిది మంది ఏలేరు ప్రాజెక్టు కమిటీ**

# నీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 14 సూర్య న్యూస్** ఏలేరు ప్రాజెక్టు కమిటీ లో గల ముక్కొల్లు నీటి సంఘం అధ్యక్షులుగా బస్వా వీరబాబు, వీరవరం నీటి సంఘం అధ్యక్షుడిగా తోట సంతోష్



కుమార్, గోనేడ నీటి సంఘం అధ్యక్షుడిగా నీలం శ్రీనివాస్, జగపతినగరం నీటి సంఘం అధ్యక్షుడిగా రాపేటి గణేశ్వర రావు, చిల్లంగి నీటి సంఘం అధ్యక్షుడిగా శరకణం వీర వెంకటరమణ, కిర్లంపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా తూము శ్రీరామమూర్తి, తామరాడ నీటి సంఘం అధ్యక్షుడిగా అనుకుల వీర రాఘవరావు, సోమవారం నీటి సంఘం అధ్యక్షుడిగా జ్యో తుల కోటేశ్వరరావు, భూపాలపట్నం నీటి సంఘం అధ్యక్షుడిగా గొంతిన బాబ్జి అనే సత్యనా రాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జగ్గంపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతులనెహ్రూ ని, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు జ్యోతుల నవీన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ లు ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికవటంలో కృషిచేసిన కిర్లంపూడి టిడిపి నాయకులు అందర్నీ అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ. ఈ కార్యక్రమంలో తోట గాంధీ, తోట రవి, చదరం చంటిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, తూము కుమార్, భూపాలపట్నం ప్రసా ద్, కుర్ల చినబాబు, అనుకుల శ్రీకాంత్, జంపన సీతారామచంద్ర వర్మ జ్యోతుల రాంబాబు, సూరి శెట్టి వెంకట శివ, బోదిరెడ్ల సుబ్బారావు, గంధం ఈశ్వరరావు, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొ రబాబు, గోడే దొరబాబు, గో దేబాల కరణం బోరయ్య, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

**మల్లి సాల, రాజపూడి, తిరుమలయపాలెం పుష్కర కాల్వ కమిటీ అధ్యక్షుడిగా**

# మిరియాల సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** మల్లి సాల, రాజపూడి, తిరుమలాయపాలెం పుష్కర కాలువ కమిటీ అధ్యక్షుడిగా మల్లి సాల గ్రామానికి చెందిన



మిరియాల సత్యనా రాయణ, ఉపాధ్యక్షు డిగా రాజపూడి గ్రామానికి చెందిన అడ్ల పోయిన చంటి సభ్యులుగా దంగెళ్ళ పెద్ద అప్పన్న, దశరథ రాంబాబు, చింతల పురుషోత్తం రావు, పెరుమాళ్ళ సూర్యప్రకాష్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కలిసి ఎన్నికల వివరాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ విజయం సాధించిన వారందరినీ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్న లక్ష్మణరావు, ఎంపీటీసీ కానవరెడ్డి రామకృష్ణ, తొట్టిపూడి నాగేశ్వరరావు, గే ద్దం అన్నవరం, పోట్రు కృష్ణ, సియాదుల పెద్దకాపు, ఉప్పలపాటి బుల్లబ్బు, మల్లి సాల, రాజపూడి, తిరుమలాయపాలెం నాయకులు పాల్గొన్నారు.

# సాగునీటి వినియోగ సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

**మండలంలోని నాలుగు అధ్యక్షుల ఎన్నికలు ఏకగ్రీవం ..సంతోషాన్ని వ్యక్తం చేసిన కోడుమూరు టిడిపి ఇన్చార్జ్ ఎదురు విష్ణువర్ధన్ రెడ్డి**

**సి.బెళగల్ డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వినియోగదారుల



సంఘం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని నాలుగు ఎన్నికల కేంద్రాలలో జరిగిన ఎలక్షన్లు ఏకగ్రీవమయ్యాయి వివరాలను చూస్తే క్రింది విధంగా ఉన్నాయి. బ్రాహ్మణ దొడ్డి, పోలకల్, కొండాపురం, సి బెళగల్ గ్రామాలలో సాగునీటి సంఘాల ఎన్నిక ప్రశాంతంగా జరిగినది. 42 సిబెళగల్ సాగునీటి వినియోగదారుల ఎన్నికలు చెరువుగగా ఎన్నికల అధికారిగా ఎన్. ఉదయభాస్కర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా మండల డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు ఆధ్వర్యంలో సాగునీటి వినియోదారుల సంఘం ఎన్నికల మెంబర్లు 12 మందిఏకగ్రీవమయ్యారు. ఇందులో అధ్యక్షులుగా ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులుగా రంగన్న, ఏకగ్రీవంగా నియమితులయ్యారు.



48 పోలకల్ సాగునీటి ఎన్నికల పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగగా ఎన్నికల అధికారి మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సాగునీటి సంఘం సభ్యులు 12 మంది ఏకగ్రీవమయ్యారు అందులో అధ్యక్షులుగా ఈరపోగు చిన్న రంగన్న, ఉపాధ్యక్షులుగా గుండ్లకొండ గోవిందు నియమితులయ్యారు. 49 కొండాపురం సాగునీటి ఎన్నికలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎన్నికలు జరుగగా ఎన్నికల అధికారిగా మండల పంచాయతీ రాజ్ ఏఈ ప్రకాష్ , అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సాగునీటి సంఘం మెంబర్లుగా 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇందులో అధ్యక్షులుగా బి. చిన్నతిమ్మప్ప,ఉపాధ్యక్షులుగా శంకర్




మాణిక్య రెడ్డి, నియమితులయ్యారు. 49 బ్రాహ్మణ దొడ్డి సాగునీటి సంఘం ఎన్నికలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగగా ఎన్నికల అధికారిగా పి. గంగరాజు అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా మండల అభివృద్ధి అధికారి రాణేమ్మ ఆధ్వర్యంలో సాగునీటి సంఘం సభ్యులు 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో అధ్యక్షులుగా వడ్డే లక్ష్మన్న, ఉపాధ్యక్షులుగా నాగరాజు నియమితులయ్యారు. నీటి సంఘం వినియోగదారుల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

**మండలంలో సాగునీటి సంఘం**

# ఎన్నికలు ఏకగ్రీవం

**గోనెగండ్ల డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** మండలం లోని 8 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఎంపీడీఓ మణి మంజరి, తహశీల్దార్ కుమార్ స్వామి,ఈఓఆర్డీ



అనంతశేన జీడీపీ ఏఇ ముహమ్మద్ అలీ,సీఐ గంగాధర్,ఎన్నికల అధికా రులుగా వ్యవహరించారు. ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు టీడీపీ సభ్యులకు ఏకగ్రీవంగా అయ్యాయి . దీంతో మూడు ఎల్ ఎల్ ఎల్ సీ కింద సాగు నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు అధికార పార్టీ కి ఏకగ్రీవం అయ్యాయి. జీడీపీ క్రింద 5సాగునీటీ సంఘంలా అధ్యక్షులు టీడీపీ వాళ్లకే దగ్గయ్య.కావునా టీడీపీ నాయకులకు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గా ఎన్నికయ్యారు. పోలింగ్ కేంద్రాలను ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర పరిశీలించారు. అనంతరం గోనెగండ్ల లో ఎల్ ఎల్ సీ కింద 86కాలువ కు సాగునీటి సంఘం అధ్యక్షులు గా అచ్చుకట్ల బావిగడ్డ ఉసేన్ సాబ్, ఉపాధ్యక్షులు గా గోల్ల మల్లేష్,పీడీ కాలువ కు అధ్యక్షులు కల్లపారి రంగముని, ఎంఎల్ ఎస్ పీ కాలువ అధ్యక్షులు కురవ శ్రీనివాసులు, జీడీపీ కాలువ నరసప్ప గౌడ్, నెరుడుప్పుల కాలువ కు అధ్యక్షులు గా పుట్టి పాశం బడేసా,కున్నారు కాలువ కు అధ్యక్షులు కుమ్మరి క్రిష్ణమూర్తి,లింగదిన్నె కాలువ కు అధ్యక్షులు రంగన్న,పిల్లిగుండ్ల కాలువ కు అధ్యక్షులు గా కౌలుట్లయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు గా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

# సమాధుల తోట ఏర్పాటు చేయాలని ఎంపీ కి వినతి

**పులివెందుల డిసెంబర్14 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణం భాకరాపురంలోని స్థానిక వైయస్సార్సీపి కార్యాలయంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని శనివారం ఉదయం



పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అయన ను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పులివెందుల పట్టణంలో క్రైస్తవులకు స్వతంత్రంగా పరిచర్యలు చేస్తున్న దైవజ్ఞులకు సామూహిక సమాధుల తోటను ఏర్పాటు చేయాలని అది ఏ ఒక్క సంఘానికి పరిమితం కాకుండా చూడాలని గతంలో ఒక మహిళ చనిపోతే ఖననం చేసేందుకు స్థలము లేక వేరే సంఘాన్ని బ్రతిమాలి అక్కడ ఖననం చేయాల్సి వచ్చిందని ఇలాంటి సమస్యలు తలెత్తకుండా క్రైస్తవులందరికీ ఒకే సమాధుల తోట ఉండేలా ఏర్పాటు చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డిని కోరారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా క్రైస్తవులకు ఇబ్బందులు తలెత్తకుండా సమాధుల తోట ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రశాంత్, పాస్టర్ ఉదయ్ కిరణ్ వైస్ ప్రెసిడెంట్, పాస్టర్ దేవరాజు సెక్రటరీ, పాస్టర్ కృపారాజు ట్రెజరర్ పాల్గొన్నారు.

# మండలంలో సాగునీటి ఎన్నికలు ప్రశాంతం

**ఎమ్మార్వో అజయ్ బాబు**

**గోపాలపురం డిసెంబర్ 14 సూర్య న్యూస్:** మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలుశనివారం ప్రశాంతంగా జరిగినట్లు తాసిల్దార్ కే అజయ్ బాబు తెలిపారు. రెవిన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఈఎన్నికలు నిర్వహించారు. మండలంలో పలు గ్రామాల్లో



గల 11 చెరువులు సంబంధించి ప్రెసిడెంట్లను, వైస్ ప్రెసిడెంట్ లను ఎన్నుకున్నారు. మండలంలోని కరిచర్లగూడెం సప్లై ఛానల్ సిస్టం కు ప్రెసిడెంట్ గా కోడూరి రఘురాం, వైస్ ప్రెసిడెంట్ గా వేముల దుర్గ, భీమోలు -1 పెద్ద చెరువుకు ప్రెసిడెంట్ గా వింటి వేగేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా తిరుమలనాధుని నరసింహ ప్రసాదరావు, గోపాలపురం బుల్లెల చెరువుకు ప్రెసిడెంట్ గా కుందుల నారాయణరావు, వైస్ ప్రెసిడెంట్ గా మరీదు మునేశ్వర రావు, నందిగూడెం తుమ్మి చెరువు కు ప్రెసిడెంట్ గా గురజాల దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ గా దాసరి వెంకట నరాయణ, గుడ్డిగూడెం మంగయ్య చెరువు కు ప్రెసిడెంట్ గా గంద్రోతు రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గా కనుమూరి సత్యనారాయణ రాజు, బీమోలు-2 కొత్త చెరువు కు కోడి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గా గంద్రోతు వెంకటేశ్వరరావు, కరిచర్లగూడెం జగ్గయ్య చెరువు కు ప్రెసిడెంట్ గా వేముల కృష్ణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ గా బల్లె ప్రమిల, గంగోలు సాగిపాడు సప్లై ఛానల్ కు ప్రెసిడెంట్ గా మండలకి నాగ వెంకట రామణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ గా మేణి బాలయోగి, రాంపాలెం బాలంకా చెరువు కు ప్రెసిడెంట్ గా ఏసులంక సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ గా బచ్చుల లక్ష్మణరావు, కొవ్వూరుపాడు-1 కొండయ్య చెరువు కు ప్రెసిడెంట్ గా పసుపులేటి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ గా ఆచంట బ్రహ్మ,రావు కొవ్వూరు పాడు-2 వెంకన్న చెరువు కు ప్రెసిడెంట్ గా మింటే శ్రీనివాస, వైస్ ప్రెసిడెంట్ గా సంసాని సత్యనారాయణ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ

**నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్**


**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ




మల్లికార్జున ఆగ్రో కెమికల్స్, నల్ల గొండ ఆగ్రోస్ లిమిటెడ్ మిర్యాల గూడ రైతు మిత్ర ఫర్టిలైజర్ పెస్టి సిడ్స్,సీడ్స్ షాపు లలో తనిఖీలు నిర్వహించి నమూ నాలను తగు పరీక్ష నిమిత్తము ల్యాబ్ కు పంపడమైనది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణదారులు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మినట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మునుగోడు సహాయ వ్యవసాయ అధికారి వేణుగోపాల్, కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం, మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి డి సైదా,ఏఈఓ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద హరివాణం 68వసెక్షన్ కాలువ సాగు నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతం

**హొళగుంద డిసెంబర్ 14 సూర్య న్యూస్:** హొళగుంద మండలంలోని యం.డి. హళ్లి గ్రామంలోని డిస్ట్రిబ్యూటరీ పెద్ద హరివానం 68వ సెక్షన్ కాలువకు సంబంధించి టిసిలుగా కురువ వీరనాగప్ప,తలారీ పద్మమ్మ, మఠం వీరభద్రస్వామిలను ఏకగ్రీవంగా పెద్ద హరివానం లో జరిగిన ఎన్నికలలో ఎన్నుకోవడం జరిగింది. డబ్ల్యుయుఏ చైర్మన్ గా పెద్దహరివాణం గ్రామానికి చెందిన గురులింగప్పను, వైస్ చైర్మన్ గా యం.డి. హళ్లి గ్రామానికి చెందిన వీరనాగప్పను టిసీ లు ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో సహకరించిన కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పను వారు సన్మానించారు .యండి హళ్లి సర్పంచ్ సుధాకర్ గ్రామ టీడీపీ నాయకులు నాగరాజు, ఈరన్న, చంద్ర, శరణప్ప లు కృతజ్ఞతలు తెలియజేసి చైర్మన్, వైస్ చైర్మన్, మెంబర్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. డబ్ల్యూ యు ఏ -5 (గజ్జహళ్లి) సాగునీటి సంఘం ఎన్నికలలో తెదేపా సత్తా ఎల్ఎల్సీ కాలువ డీపీలుకు మరియు హచ్చొల్లి కాలువ డిపి లకు కూటమి టిడిపి ఆలూరు ఇన్చార్జ్ బి.వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు ప్రెసిడెంట్ గా పెద్ద ఎర్రిస్వామి మరియు



వైస్ ప్రెసిడెంట్ గా వందవాగిలి పంపారెడ్డి, మరియు మెంబర్లుగా కురువ రామలింగ,బి.కే.పంపాపతి, ఎం.హనుమంత్ రెడ్డి, రెడ్డి,శివశంకర్ రెడ్డి, రారావి ఎల్లమ్మ,రసులమ్మ, సొంటి బిబి, వెంకోబా వందవాకిలి, వందవాకిలి శ్రీరాం రెడ్డి,కురువ తరసాలి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పూజారి రామలింగ, సర్పంచ్ తనయుడు గిరిమల్ల, వై నాగిరెడ్డి, నబి రసూల్, దాసరి రామ్, బిజెపి రామలింగ, జనసేన హారుణ్ బాషా, స్కూల్ చైర్మన్



శేషప్ప,వందవాగిలి సర్పంచ్ శేషప్ప, రహిమాన్, తాయప్ప, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు కార్యదర్శులు తెదేపా మరియు కూటమి నాయకులకు రుణపడి ఉంటామని, ఆయకట్టు రైతులకు ఎల్లవేళలా అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

సూర్య

ఆదివారం 15 డిసెంబర్, 2024

## మహానంది మండలంలో

# తొమ్మిది నీటి సంఘాలు ఏకగ్రీవం

**మహానంది డిసెంబర్ 14 సూర్య న్యూస్**

మండలంలోని 9 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. చెరువులకు సంబంధించి గోపవరం భైరవాణి చెరువుకు కశెట్టి శ్రీనివాసులు ఉప చైర్మన్ గంగసాని వెంకట్ రెడ్డి, బసాపురం చెరువు చైర్మన్ మంటినూనె అమీర్ భాష, ఉప చైర్మన్ గా తోట వెంకటసుబ్బయ్య, అంకిరెడ్డి చెరువు చైర్మన్ నల్లోల సర్వ పుల్లయ్య ఉప చైర్మన్ భాస్కర్ రెడ్డి, తమడ పల్లె ఇంజవాని చెరువు మల్కి రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఉప చైర్మన్ గా దేవరశెట్టి సుబ్బయ్య ఎన్నిక కాగా తెలుగు గంగా తొమ్మిదో బ్లాక్ సంబంధించి చైర్మన్ గా గుద్దేటి నాగరాజు, ఉప చైర్మన్గా దూదేకుల శివ మౌలాలి, 10వ బ్లాక్ చైర్మన్ కొండ పోయిన వెంకటేశ్వర్లు ఉప చైర్మన్ నీళ్ల రామకృష్ణ 15 హరిప్రసాద్ రెడ్డి 18 చింతల క్రాంతి కుమార్, ఉప చైర్మన్ గా నంద్యాల వీరశేఖర్ 19 సి అశోక్ కుమార్ రెడ్డి ఉప చైర్మన్ డి మహేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల తహసిల్దార్ రమాదేవి, , మండల ఏఈఓ నాగేశ్వర్ రెడ్డి ఆర్ ఐ సుబ్బారావు తెలిపారు.

# నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

### మండల అధ్యక్షులు మరిశేట్ల బుజ్జి

**తూర్పుగోదావరి /దేవిపట్నం డిసెంబర్ 14 సూర్య న్యూస్:** మండలం లో ఇందుకూరుపేట గ్రామంలో నిర్వహించిన నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యింది.






ఇందుకూరుపేట పోతిరెడ్డి వారి చెరువు అధ్యక్షుడిగా చల్లాబత్తుల సూర్య నారాయణ ఉపాధ్యక్షుడిగా పోతుల సత్యనారాయణ, అరవాల చెరువుకి అధ్యక్షుడిగా తుర్రం పెంటన్నదొర, అధ్యక్షునిగా మడకం గంగన్న దొర, రాజు చెరువుకి అధ్యక్షునిగా కీర్తి గంగాధర్, ఉప అధ్యక్షునిగా కలుం లక్ష్మి, ఓట్ల కాలువ రిజర్వాయర్ కి అధ్యక్షునిగా అడ్డపల్లి సత్యనారాయణ ఉపాధ్యక్షునిగా ముళ్ళపూడి బూరయ్య, సీతమ్మ వారి చెరువుకి అధ్యక్షునిగా సవలం రామకృష్ణ దొర, ఉపాధ్యక్షునిగా పోడియం సూరన్న దొర, లోతుపాలెం ఆనాకట్ట కీ అధ్యక్షునిగా మడకం నాగన్న దొర, ఉపాధ్యక్షునిగా చవలం అప్పన్న దొర, జానకమ్మ చెరువుకి అధ్యక్షునిగా తుర్రం వెంకన్న దొర ఉపాధ్యక్షులుగా కొమరం ఇంద్రజ, సిహెచ్ భీంపల్లి రిజర్వాయర్ కి అధ్యక్షునిగా చారపు కుమారస్వామి, ఉపాధ్యక్షునిగా కొమరం మల్లేశ్వరరావు,ఉప్పయ్యపాలెం ఆనకట్ట కీ అధ్యక్షునిగా కుంజం నాగన్న దొర, ఉపాధ్యక్షునిగా కొంచెం కృష్ణ దొర, ఎర్ర వారి చెరువుకి అధ్యక్షునిగా కొమరం రామ జోగి, ఉపాధ్యక్షునిగా అడ్డాల వెంకటలక్ష్మి.ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మరిశేట్ల వెంకటేశ్వరరావు(బుజ్జి) మాట్లాడుతూ రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష విజయభాస్కర్ ఆశీస్సులతో దేవీపట్నం నీటి సంగం ఎన్నిక ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించిన మండల రైతాంగానికి ఎమ్మార్వో మరియు ఎస్సై మరియు ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఎన్నికైన అభ్యర్థులుకి డిక్లరేషన్ పారం అందజేసిన ఎన్నికల అధికారి ఆర్ డబ్ల్యూ ఎస్ జె ఇ సురేష్ ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోళ్ళ చంటిబాబు,మాజీ మండలధ్యక్షులు ముంద్రు మధు సుధనరావు, తైలం గంగాధరరావు, అడబాల వీరభద్రరావు, కారం వంశీ, జొన్నల శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాసరావు, తుర్రం పెంటన్నదొర, చిక్కాల బూరయ్య,పంది అరవాలు, పులిబోయిన నాగరాజు జనసేన మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సాగునీటి సంఘాల

# ఎన్నికలు ఏకగ్రీవం

### సంబరాలు జరుపుకున్న తెదేపా

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 14 సూర్య న్యూస్:** జిల్లా లోని ఆలూరు నియోజకవర్గంలోని అన్ని సాగునీటి సంఘాల బ్రాంచ్ కెనాల్ పరిధిలో ఉన్న 6 డబ్ల్యు యు ఏ స్థానాలకు






శనివారం ఎల్ఎల్సి అధికారులు మరియు మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయి. దీంతో అన్ని స్థానాల్లో తెదేపా మద్దతు దారులు ఏకగ్రీవంగా నిలవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబరాలు మొదలయ్యాయి.

**చిప్పగిరి:-** సంఘం అధ్యక్షుడిగా చిప్పగిరి ధనుంజయ్ చింతకుంట అధ్యక్షులుగా సత్యనారాయణ చౌదరి రామదుర్గం అధ్యక్షులుగా రామచంద్ర హత్య బెలగల అధ్యక్షులుగా క్రిష్టప్ప దేవుడా అధ్యక్షులుగా మీసాల ఆంజనేయులు అర్ధగిరి అధ్యక్షులుగా హరినాథ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.అగ్రహారం మైనర్ ఇరిగేషన్ సాగునీటి సగం అధ్యక్షులుగా దాసరి ఈరప్ప ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది.

**హొళగుంద:-** కోడిగుంద మండలంలో మొత్తం ఐదు స్థానాలలో మూడు ఎల్ఎల్సీ దిగువ కాలువ సాగునీటి సంఘం అధ్యక్షులు ఉండగా రెండు మైనర్ ఇరిగేషన్ శాఖ అధ్యక్షులు ఉన్నాయి.ఇందులోనూ తెదేపా తమ సత్తాను చాటింది.

**ఆస్పరి:-** ఆస్పరి మండలంలోని వెంగళాయ దొడ్డి ముత్తుకూరు చిన్న హొటూరు ఇరిగేషన్ చెరువులను టిడిపి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు.

**దేవనకొండ:-** మండలంలోని మాచాపురం, కరివేముల నేలతలమర్రి మైనర్ చెరువుల సాగునీటి సంఘం అధ్యక్షుడుగా టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా గెలిచారు. మొత్తం ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో 22 సాగునీటి సంఘం అధ్యక్ష పదవులు ఏకగ్రీవం అయ్యాయని ఈ సందర్భంగా తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సాగునీటి సంఘాల ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎంపిక కావడం కోసం కృషిచేసిన సర్పంచులు ఎంపీటీసీలు, తెదేపా నాయకులకు, మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన అభివాదములు తెలిపారు. అనంతరం మాట్లాడుతూనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వారన్నారు. అలాగే సాగునీటి సంఘాల ద్వారా అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారందరూ రైతుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ పనిచేయాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా తమ సత్తాను చాటి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని అన్నారు. గెలుపొందిన సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీరభద్ర గౌడ్ను కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన 6 మండలాల సాగునీటి సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభకు, ప్రతి ఒక్కరు రావాలి

### విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

### విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

### ఈ నెల 25న పదివేల మందితో భారతీయ జనతా పార్టీలోకి చేరిక

**తూర్పుగోదావరి /గోకవరం డిశంబర్ 14 సూర్య న్యూస్:** తంటికొండ రోడ్డులో సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ లో ఈ నెల 25వ తేదీన నిర్వహించే భారీ బహిరంగ సభకు, ప్రతి ఒక్కరు తరలిరావాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం రాత్రి సీఎండీ కేఎస్ పీవీ కార్యాలయ వద్ద గోకవరం మండల ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించి, పదివేల మందితో భారతీయ జనతా పార్టీలో చెరుతున్నానని వెల్లడించారు. తనకు మానవత్వమే ముఖ్యమని కుల మతాలకతీతంగా కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఉచితంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్న తమ్ముల్లా కలిసి ఉంటున్న మన భారతీయులను, కుల మతాల పేరుతో ముక్కల ముక్కలుగా చేసి విదేశీ శక్తులు కొంతమంది స్వార్థపరులు మనల్ని విడదీయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. మన హిందువులకు భారతదేశం ఒకటే ఉందన్నారు. అటువంటి భారతదేశాన్ని రక్షణ కవచంగా ఉండి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాపాడుతున్నారని, ఆయన లక్షణాలు నచ్చి, మనందరికీ క్షేమం కోసం, ప్రజలు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో బిజెపి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బిజెపి పార్టీ అంటే హిందువుల పార్టీ







మాత్రమేనని చాలామంది పొరపడుతున్నారన్నారు. క్రిస్టియన్, ముస్లిం, హిందువులందరిని ఒకే సమాన భావనతో చూస్తూ, దేశ అభివృద్ధి కోసం సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు చేస్తూ హిందువులను నాశనం చేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులు మనకు రాకుండా ఉండాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, భారతీయ జనతా పార్టీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. ఎవరైనా సరే మీ వద్దకు వచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, శిథిల వ్యవస్థలో ఉన్న ఆలయాలు అభివృద్ధి చేయటం ఎవరైనా చేశారని ప్రశ్నించారు. రామసేన సంస్థను ఏర్పాటు చేసి, తాను సొంత డబ్బులు ఖర్చు చేసి వందలాది ఆలయాల అభివృద్ధికి, చేశానన్నారు. విద్య, వైద్య ఆర్థికపరంగా నా వద్దకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతోమందికి సాయం చేశానన్నారు. మన దేశ భవిష్యత్తు కోసం, ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో బిజెపి పార్టీలో చేరుతున్నానని, బహిరంగ సభకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్ద దాసరి తమన్నా దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, గోకవరం మండల కన్వీనర్ సత్తి వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులు వాడటం వలన

# భూమి సారం తగ్గిపోతుంది

**సి బెళగల్ డిసెంబర్ 14 సూర్య న్యూస్** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం



వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచు తాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా సి బెలగల్ మండలంలోని కంబదహాల్, చింతమానుపల్లె గ్రామాలలో " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ CMS, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ II, టర్బో II, KGF6, రోషిని, ఉజ్వల్ II, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (Z33+S15), అవనీ న్యూట్రిసోల్ (KMS-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు ASM లింగన్న, Fa నాగేష్,గిడ్డయ్య, కె కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతులు మాపై పెట్టుకున్న

# నమ్మకాన్ని వమ్ము చేయను

### 587 టీసీలు ఏకగ్రీవం కావడం చారిత్రాత్మకం

### ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందిస్తాం

### కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**కావలి డిసెంబర్ 14 సూర్య న్యూస్ :** కావలి నియోజకవర్గ రైతులు, ప్రజలు తన పై, కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు శనివారం ఎమ్మెల్యే ను కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి సత్కరించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. భారీగా విచ్చేసిన వారితో టిడిపి కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది. పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో మేజర్



కాలువలు 8, మైనర్ చెరువులు 58, మీడియం కాలువలు 14 ఉన్నాయని, మొత్తం 588 టీసీలకు గాను 587 టిసిలకు ఎన్నికలు జరగడం జరిగిందని, 587 టిసిలు ఏకగ్రీవం కావడం జరిగిందన్నారు. 587 టీసీలు ఏకగ్రీవం కావడం కావలి నియోజకవర్గ చరిత్రలో చారిత్రాత్మక సంఘటన అని తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీ అధిష్టానం పెద్దల ఆదేశాల మేరకు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా దూసుకుపోతున్న ఈ ప్రభుత్వం ఉండాలని, గ్రామ గ్రామాన ప్రజల్లో బలంగా కనిపిస్తుందని తెలిపారు. కాలువలను, చెరువులను అభివృద్ధి చేసుకుంటూ చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు నీరందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్క రైతును అభినందిస్తున్నానని, వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా, ఈ కష్టం రాకుండా జాగ్రత్తగా చూసుకుంటానని తెలిపారు.

### చిలకలూరు తెలుగు గంగ ఉపకాల్వ 1 అధ్యక్షులుగా

# ముల్లా రజాక్ ఏకగ్రీవం


**రుద్రవరం డిసెంబర్ 14 సూర్య న్యూస్** మండలంలోని చిలకలూరు గ్రామంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో చిలకలూరు 1 తెలుగు గంగ ఉపకాలవ wua 31 చిలకలూరు 1 అధ్యక్షులుగా ముల్లా రజాక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిచ్చల ఈశ్వర్



రెడ్డి ఎన్నికయ్యారు. వీరు ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు గంగ ఉపకాలవ,చిలకలూరు 1 కు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు ముళ్ళ రజాక్ మాట్లాడుతూ ఏక గ్రీవంగా ఎన్నిక కావడానికి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ రామ్, భూమా విఖ్యాత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కడప సభకు హాజరవ్వాలంటూ బీటెక్ రవికి ఆహ్వానం

**పులివెందుల డిసెంబర్14సూర్య న్యూస్:** కడప పట్టణంలో ఆదివారం సాయంత్రం జరిగే జమ్ ఇయ్యతె ఉలామా హిందూ పరిచయ సభకు హాజరవ్వాలంటూ పట్టణంలోని ముస్లిం సోదరులు శనివారం పులివెందుల నియోజకవర్గ టీడీపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ని కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్ ఇయ్యతె ఉలామా 1919 సం?లో స్థాపించబడిందని. అప్పటి ఉలమాలు అందరు కలిసి ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. ముస్లిం గుర్తింపు నిలబెట్టడానికి, హిందు. ముస్లిం, సిక్కులు, క్రైస్తవులు అందరూ కలిసి జీవించాలని ఈ సంస్థ స్థాపన ముఖ్య ఉద్దేశమని అన్నారు. దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం తర్వాత జమ్ ఇయ్యతె ఉలమా ఎ హింద్ మత విపక్ష లేకుండా విద్యా, సామాజిక సేవలకు ప్రసిద్ధి చెదిందని జమ్ ఇయ్యతె ఉలమా దేశ నిర్మాణం. అభివృద్ధి. సోదరభావంలో పాలు పంచుకుందని. దేశ శాంతి సామరస్యాలను నెలకొల్పేందుకు జమ్ ఇయ్యతె ఉలమా నిరంతరం కృషి చేస్తుందని. ఇదే కృషిలో భాగంగా 15 డిసెంబర్ 2024 కడపలో సభ నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కడప బహిరంగ సభను విజయవంతం చేయడం మన



భాద్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి ఖాసిం వలి, ఎన్ ఎల్ వై ఎఫ్ పులివెందుల అధ్యక్షులు మొహమ్మద్ అక్రం, గుడుస బాబా ఫక్రుద్దీన్, షేక్ బాబా ఫక్రుద్దీన్, షేక్ ఇస్మాయిల్, షేక్ సమద్ తదితరులు పాల్గొన్నారు.